ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక -70 | మంగళవారం 9 డిసెంబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5


Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715




### రాష్ట్రంలో సమపాళ్లలో

# అభివృద్ధి సంక్షేమం

**వ్యవస్థలను దెబ్బతీసిన వైకాపా పాలన...కొన్ని కంపెనీలు రాష్ట్రాన్ని వీడాయి**

**రాష్ట్ర బ్రాండ్ పూర్తిగా దెబ్బతింది..ఒక్కో రంగాన్ని గాడిన పెడుతూ వస్తున్నాం**

**ఆర్థిక నివేదికను విడుదల చేసిన సిఎం చంద్రబాబు**

**అమరావతి. డిసెంబర్ 8 :**

వైకాపా ఐదేళ్ల పాలనలోఅభివృద్ధి ఆగిపోవడమే గాకుండా ఎపి బ్రాండ్ పూర్తిగా దెబ్బతిందని, ఆదాయం తగ్గిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని రంగాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, వ్యవస్థలు దెబ్బతిన్నాయని అన్నారు. వైకాపా పాలన దెబ్బకు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బతిన్నది. ఆ పార్టీ చేసిన దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం అని వివరించారు. విధ్వంసమైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం.. నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జీఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు.ఈ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టగలు గుతారా? అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని.. (మిగతా 2లో)

### పెట్టుబడుల పేరుతో రాష్ట్రంలో

# ప్రజలకు టోపి

**ఎట్టుబడులు అంటూ ఊదరగొట్టిన బాబు..**

**సిఎం అయిన నాటి నుంచీ ఇదే వరస..**

**సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు ..**




**విశాఖపట్నం, డిసెంబర్ 8 :**

రాష్ట్రం పారిశ్రామికంగా శరవేగంగా ముందు కెళ్లిపోతుందని రూ.లక్షల కోట్లు పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలంటూ చంద్రబాబు ప్రభుత్వం కబుర్లు ఎక్కువగా చెప్పి అందుకు తగ్గట్టు కార్యాచరణ లేకుండా వ్యవహరిస్తుందని సిపిఎం పొలిట్ బ్యూరోసభ్యులు బివిరాఘవులు ఎద్దేవా చేశారు. ఈ కబుర్లు ఈనాటివి కావని సిఐఐ సమ్మిట్లతో రూ.లక్షల కోట్లు వచ్చి పడిపోతున్నాయని చంద్రబాబు ముఖ్యమంత్రిగా తొలినుంచీ ఇవే చెబుతున్నారన్నారు. విశాఖలోని జగదాంబ సిఐటియూ కార్యాలయంలో సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించిన మీడియా సమావేశంలో రాఘవులుమాట్లాడారు. గతంలో వేల ఎకరాల భూములను రైతుల నుంచి తీసుకున్న కార్పొరేట్ల వల్ల ఏం ఒరిగిందని ఆ భూముల్లో గడ్డి తుప్పలు మాత్రమే మొలిచాయని ఏ పరిశ్రమా రాలేదని వ్యాఖ్యానించారు. భూముల కోసం తప్ప పెట్టుబడి ఆసక్తి కనిపించడం లేదన్నారు. పైగా దేశంలోనే విదేశీ పెట్టుబడులు గడచిన 2 ఏళ్లలో రాష్ట్రానికి వచ్చిందేమీ లేదన్నారు. ఐటి మంత్రి లోకేష్ కూడా గడచిన 17 నెలల్లో రూ.20లక్షల కోట్లు పెట్టుబడులను ఆకర్షించామనడం ఈ డబ్బంతా ఎక్కడికి వెళ్లిపోయిందో చెప్పాలని నికరమైన కార్యాచరణ బదులు ఊదరగొట్టడం బాబు, పవన్, లోకేష్‌కు అలవాటుగా (మిగతా 2లో)

# భవిష్యత్తు భయంకరం

**తీర ప్రాంతాల మహానగరాలకు ముప్పు**



**అమరావతి. డిసెంబర్ 8 :**

సముద్ర తీర ప్రాంతాలు భవిష్యత్తులో కనుమరుగు కానున్నాయా..! భవిష్యత్తు భయంకరంగా మారనుందా..! అవుననిపిస్తోంది. సుందర్‌బన్స్‌లోని మడ అడవులను ప్రపంచంలోనే అతిపెద్ద సహజ రక్షణ కవచంగా పరిగణిస్తారు. కానీ వాతావరణ మార్పుల కారణంగా ఈ కవచం ఇప్పుడు బలహీనపడుతోంది. గత 30 ఏళ్లలో భంగాదూని, జంబుద్వీప్ వంటి ద్వీపాలు దాదాపుగా సముద్రంలో కలిసిపోయాయి. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా 2023 నివేదిక ప్రకారం.. దేశంలో మొత్తం మడ అడవుల విస్తీర్ణం 4,992 చదరపు కిలోమీటర్లు ఉండగా.. 2021 నుండి 7.43 చదరపు కిలోమీటర్లు తగ్గింది. పశ్చిమ బెంగాల్లో సుందర్బన్ మడ అడవులు 2 చదరపు కిలోమీటర్లు, గుజరాత్‌లో ఏకంగా 36 చదరపు కిలోమీటర్లు తగ్గిపోయాయి. ఇదే పరిస్థితి కొనసాగితే 2050(మిగతా 2లో)

### ఇండిగో సంక్షోభం పై అత్యవసర

# చర్చ కుదరదు

**ఇప్పటికే ప్రభుత్వం అన్నిరకాలు చర్యలు తీసుకుంటోంది...**

**ఇది ప్రయాణీకుల తీవ్రమైన అంశం..**

**పిటిషన్లపై విచారణకు ధర్మాసనం తిరస్కరణ**



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 8 :**

ఇండిగో విమానాల రద్దుపై న్యాయ జోక్యం కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. పరిస్థితులను గమనించి, దానిని పరిష్కరించడానికి కేంద్రం చర్యలు తీసుకుందని పేర్కొంది. లక్షలాది మంది వివిధ విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారనే వాస్తవాన్ని తాము గమనించామని సుప్రీంకోర్టు తెలిపింది. ఇది చాలా తీవ్రమైన అంశం. లక్షలాది మంది విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. భారత ప్రభుత్వం సకాలంలో చర్య తీసుకుని ఈ సమస్యను గుర్తించిందని మాకు తెలుసు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు, ఇతర ముఖ్యమైన సమస్యలు ఉంటాయని తెలుసఅని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం పేర్కొంది. గత కొన్ని రోజులుగా పలు ఇండిగో విమానాలు రద్దయ్యాయని, దీంతో పలువురు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఒక న్యాయవాది కోర్టుకు తెలిపారు. విమానాల రద్దు గురించి ప్రయాణికులకు తెలియజేయబడదు అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 95 విమానాశ్రయాల్లో సుమారు 2,500 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇండిగో సంక్షోభం ఏడవ రోజుకి చేరుకుంది. సోమవారం ఢిల్లీ, బెంగళూరు విమానాశ్రయాల నుండి 250కి పైగా ఇండిగో విమానాలు (మిగతా 2లో)

### సమ్మె దిశగా లారీల యజమానులు..

# రవాణా బంద్

**పాత వాహనాల ఫిట్నెస్ ఫీజులు తగ్గించాలి...**

**9 అర్ధరాత్రినుంచి నిరువధిక సమ్మె...**

**లారీ యజమానుల అల్టిమేటం...**



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 8 :**

రాష్ట్రంలో సరుకు రవాణా నిలిచిపోనుంది. లారీల యాజమానుల సంఘం అల్టిమేటం జారీ చేసింది. 13 ఏళ్లు దాటిన వాహనాలపై మోపిన ఈ అదనపు భారాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే ఈ నెల 9వ తేదీ అర్ధరాత్రి నుంచి నిరవధిక నిరసనకు దిగాలని లారీ ఓనర్స్ అసోసి యేషన్ నిర్ణయం తీసుకుంది. సమ్మె జరిగితే నిత్యావసరాల నుంచి అన్నింటి పైనా ప్రభావం పడే అవకాశం కనిపిస్తోంది. దీంతో, ఇప్పుడు రవాణా శాఖ తీసుకునే నిర్ణయం కీలకం కానుంది.లారీల యాజమానుల సంఘం కీలక ప్రకటన చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంలారీ యజమానుల నెత్తిపై పిడుగులా పడింది. పాత వాహనాల టెస్టింగ్, ఫిట్‌నెస్ ఫీజులను భారీగా పెంచడంపై రవాణా రంగం భగ్గుమంటోంది. ఈ నెల 9వ తేదీ అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా రైల్వే గూడ్స్ షెడ్లు, షిప్ యార్డుల నుంచి నడిచే సుమారు 10 వేలకు పైగా గూడ్స్ రవాణా వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేయనున్నారు.లారీలు రోడ్డెక్కకపోతే ఎగుమతులు, దిగుమతులు పూర్తిగా స్తంభించిపోయి వ్యాపార వర్గాలకు, సామాన్య ప్రజలకు ఇబ్బందులు తప్పేలా లేవనే ఆందోళన వ్యక్తం అవుతోంది. కేంద్రం పెంచిన ఫీజుల పెంపుదల చూసి లారీ యజమానులు లబోదిబోమంటున్నారు. 13 నుంచి 20 ఏళ్ల వయసున్న వాహనాలపై ఫీజులను గణనీయంగా పెంచారు. ఇక 20 ఏళ్లు దాటిన వాహనాల పరిస్థితి మరీ దారుణంగా (మిగతా 2లో)

### ఆవిష్కరణలకు వేదిక కావాలని

# చంద్రబాబు ఆకాంక్ష

**గ్లోబల్ సమ్మిట్‌కు శుభాకాంక్షలు**



**అమరావతి. డిసెంబర్ 8 :**

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఎపి సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సమ్మిట్ దృష్ట్యా ట్విట్టర్ వేదికగా సీఎం చంద్రబాబు పోస్టు పెట్టారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సదస్సు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, పురోగతికి, ఆవిష్కరణలకు వేదిక కావాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం నుంచి రెండు రోజులపాటు అత్యంత వైభవంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే, గత మూడు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అమరావతి నివాసంలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసిన విషయం (మిగతా 2లో)

### గడిచిన 18 నెలల్లో ఏరంగంలోనూ

# వృద్ధి సాధించలేదు

**కూటమి ప్రభుత్వంలో విద్య, వైద్యం పేదలకు దూరం..**

**ప్రైవేటు వ్యక్తులకు మెడికల్ కళాశాలలు కట్టబెడితే ఊరుకోం..**

**ఉపాధి హామీ ద్వారా పేదలకు పనిదినాలు కల్పించడంలో విఫలం**

**శాసన మండలి సభ్యులు బొత్సా..**

**కోనసీమ, డిసెంబర్ 8 :**

విద్యా, వైద్యం అనేవి ప్రభుత్వ ఆధీనంలోనే నడవాలని.. దురదృష్ట శాత్తు కూటమి ప్రభుత్వంలో ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని వైఎస్సార్సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ అంశంతో పాటు పలు సమస్యలపై సోమవారం ఆయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో మీడియాతో మాట్లాడారు.ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేట్పరం చేయాలన్న నిర్ణయం వ్యతిరేకిస్తూ కోటి సంతకాలు కార్యక్రమాన్ని చేపట్టాం. ఈనెల 10వ తేదీన సేకరించిన సంతకాలను ఆయన జిల్లాల కేంద్ర కార్యాలయాలకు తరలిస్తాం. 15వ తేదీన జిల్లాల నుంచి సేకరించిక సంతకాల పేపర్లను పార్టీ రాష్ట్ర కార్యాలయానికి తరలిస్తాం. ప్రభుత్వం ప్రైవేట్ కాంట్రాక్టర్లకు



తన తాబేదార్లకు మెడికల్ కళాశాల కట్టుపెట్టి ప్రయత్నం చేస్తోంది. రానున్న కాలంలో వైద్యం ప్రైవేటు చేతుల్లోకి పూర్తిగా వెళితే సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలవుతారు. గడచిన 18 నెలల్లో ప్రభుత్వం ఏ రంగంలోనూ వృద్ధి సాధించలేదు. 18 నెలల్లో ఎన్‌ఆర్‌ఆజీఎస్లో ఏడు కోట్ల పని దినాలు తగ్గించారు. (మిగతా 2లో)

### ఆ సమయంలో మాత్రమే అయ్యప్ప స్వాములు

# పుల్మేడు మార్గంలో

**పుల్మేడు మార్గంలో ప్రవేశ సమయాల్లో భారీ మార్పులు..**

**వన్య ప్రాణులతో ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని మార్పులు..**

**పుల్మేడు మార్గంలో ఓ స్వామిపై ఏనుగు దాడి.**

**భక్తులకు భద్రత దృష్ట్యా దారిపొడవునా పటిష్టమైన నిఘా..**

**అమరావతి, డిసెంబర్ 8 :**

శబరిమల సన్నిధానానికి వెళ్లే సత్రం, పుల్మేడు మార్గంలో అయ్యప్ప స్వాముల ప్రవేశ సమయాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. పంబలోని సత్రం నుంటి సన్నిధానం వెళ్లే ఈ మార్గంలో మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే అనుమతించనున్నారు. ఇదివరకు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అనుమతి ఉండేది. అయ్యప్ప స్వాములు ఆలస్యంగా సన్నిధానం చేరుకుంటోండటం, ఈ మార్గంలో వన్యప్రాణులతో కలిగే ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు అయ్యప్ప స్వాములు సన్నిధానానికి చేరుకోవడానికి ఎక్కువ సమయం పడుతోందని అధికారులు గుర్తించారు. దీనికి తోడు- రాత్రి వేళల్లో ఈ మార్గంలో వన్యప్రాణుల సంచారం అధికంగా ఉండటం



తో భద్రతాపరమైన ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. సన్నిధానానికి సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలోనే కనుమ మార్గంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినప్పటికీ, అర్ధరాత్రి వరకు స్వాములు ఆ ప్రాంతానికి చేరుకోలేకపోతున్నారు.ఇది ప్రమాదకరమని పెరియార్ టైగర్ రిజర్వ్ డిప్యూటీ డైరెక్టర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా తాజా నిర్ణయం తీసుకున్నారు.(మిగతా 2లో)

### వందేమాతర గీతానికి

# నెహ్రూతోనే గౌరవం

**నెహ్రూను, కాంగ్రెస్‌ను తిట్టిపోయడమే మోడీ ఎజెండా**

**లోక్‌సభలో కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ మండిపాటు**



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 8 :**

ప్రధాని నరేంద్రమోదీ పై ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. లోక్‌సభలో వందేమాతరంపై చర్చ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ చేసిన వ్యాఖ్యలను.. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష ఉప నాయకుడు గౌరవ్ గొగోయ్ తప్పుపట్టారు. వందేమాతరం పై చర్చ సందర్భంగా ప్రధాని దేశ చరిత్రను వక్రీకరించి తిరగరాసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. బీజేపీ ఎంత ప్రయత్నించినా నెహ్రూ (మిగతా 2లో)

# భవిష్యత్తు భయంకరం



(మొదటి పేజి (తరువాయి)

ఇండియాలోని 113 తీరప్రాంత నగరాలు నీట మునిగే ప్రమాదం ఉంది.సుందర్బన్స్ దక్షిణ చివరలో ఉన్న భంగాదూని ద్వీపం కథ అత్యంత విషాదకరం. 1975లో సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లలో ఇది పచ్చని మడ ద్వీపంగా కనిపించింది. 1991లో ల్యాండ్‌శాట్-5 ఉపగ్రహ చిత్రాలలో సముద్రపు అలలు, ఉప్పు నీటి కారణంగా మడ అడవుల వేర్లు బలహీనపడి ద్వీపం కుంచించుకుపోయినట్లు తేలింది. 2016లో ల్యాండ్‌శాట్-8 చిత్రాల ప్రకారం, ఈ ద్వీపం 1975లో ఉన్న దానికంటే సగానికి తగ్గిపోయింది. ఎఫ్ఎస్ఐ అధికారి అనుపమ్ ఘోష్ ప్రకారం.. 1991-2016 మధ్య 23 చదరపు కిలోమీటర్ల భూమిని సముద్రం మింగేసింది. జంబుద్వీప్ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. 2016 నాటికి దీని పరిమాణం తగ్గడమే కాకుండా, కింది భాగం అలల తాకిడికి కదిలి, ద్వీపం స్థానం కూడా మారిపోయింది. నాసా డబ్ల్యూడబ్ల్యూఎఫ్ 2024-2025 డేటా ప్రకారం, సుందర్బన్స్‌లో భూమి ఏటా 3 సెం.మీ. వరకు సముద్రంలోకి కుంగిపోతోంది, ఇది ప్రపంచ సగటు కంటే రెట్టింపు.దీనికి ప్రధాన కారణం వాతావరణ మార్పుల వల్ల సముద్ర మట్టం పెరగడం. ఐపీసీసీ 2023 నివేదిక ప్రకారం, గ్లోబల్ వార్మింగ్ వల్ల ఉష్ణ వ్యాకోచం, హిమాలయాల మంచు కరగడం కారణంగా సముద్ర మట్టం పెరుగుతోంది. సుందర్బన్స్‌లో సముద్ర మట్టం ఏటా 3.9 మి.మీ. పెరుగుతోంది (ప్రపంచ సగటు 1.7 మి.మీ. కంటే రెట్టింపు). 2100 నాటికి ఇది 62-87 సెం.మీ. పెరగవచ్చు. జాదవ్‌పూర్ యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం, తీరరేఖలో 97 శాతం కోతకు గురవుతోంది. 1969-2001 మధ్య 163 చదరపు కిలోమీటర్ల భూమి అదృశ్యమైంది. పెరుగుతున్న లవణీయత (ఉప్పు శాతం) మట్టిని బంధించి ఉంచే మడ అడవుల వేళ్లను నాశనం చేస్తోంది. ఆనకట్టల నిర్మాణం వల్ల గంగా-బ్రహ్మపుత్ర నదుల నీటి ప్రవాహం తగ్గడం, చేపలు పట్టే వలల వల్ల మడ అడవులు నాశనం కావడం కూడా దీనికి దోహదపడుతున్నాయి. 2019-2024 మధ్య ఫణి, అంఫన్, యాస్ వంటి తుఫానులు 40,000 ఇళ్లను ధ్వంసం చేశాయి.డబ్ల్యూడబ్ల్యూఎఫ్-ఇన్కోయిస్ 2025, ఐడీఆర్ 2024 నివేదికల ప్రకారం.. భారతదేశంలోని అనేక తీరప్రాంతాలు తీవ్ర ప్రమాదంలో ఉన్నాయి. సుందర్బన్స్ ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత తీవ్రంగా ఉంది. 15 శాతాలు ద్వీపాలు నీట మునిగిపోతాయి. దాదాపు 45 లక్షల మంది నిరాశ్రయుల వుతారు.ఘోరామారా, మసునీ, సాగర్ దీవులు ప్రమాదంలో ఉన్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ముంబై (మహారాష్ట్ర) నగరం కూడా ప్రమాదంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ తీర ప్రాంతంలో ఏటా 2 మి.మీ. చొప్పున భూమి కుంగిపోతోంది. 2 కోట్ల మందికి పైగా ప్రజలు ప్రమాదంలో ఉన్నారు. చెన్నై (తమిళనాడు) నగరం కూడా ప్రమాదం ఉంది. వరదలు, తీరప్రాంత కోత కారణంగా 70 లక్షల మంది జీవితాలు ప్రమాదంలో ఉన్నాయి. భావ్‌నగర్ (గుజరాత్) వద్ద సముద్ర మట్టం 87 సెం.మీ. వరకు పెరిగే అవకాశం ఉంది. 10 లక్షల మందికి పైగా ప్రమాదంలో ఉన్నారు. కోల్‌కతా, విశాఖపట్నం, కొచ్చి నగరాలు కూడా ప్రమాదంలో ఉన్న దేశంలోని 113 తీరప్రాంత నగరాల జాబితాలో ఉన్నాయి. 1500 చదరపు కిలోమీటర్ల భూమి 2050 నాటికి కోత కారణంగా అదృశ్యమవుతుందని అంచనా.ఈ సంక్షోభం కేవలం పర్యావరణ సమస్య మాత్రమే కాదు, లక్షలాది మంది జీవితాలకు సంబంధించినది. ప్రభుత్వం మడ అడవుల పునరుద్ధరణ, సీ-వాల్స్ నిర్మాణం, పటిష్టమైన వాతావరణ అనుకూల విధానాలపై దృష్టి సారించాలి. లేకపోతే సుందర్బన్ మాదిరిగానే దేశంలోని మొత్తం తీరప్రాంతం సముద్రంలో కలిసిపోయే ప్రమాదం ఉంది.

# అభివృద్ధి.. సంక్షేమం




(మొదటి పేజి (తరువాయి)

అయితే ప్రస్తుత పరిస్థితి చూసి పారిపోమని ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం అని అన్నారు. వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం. సాగు నీటి పంట గుంటలు తవ్వడంతోపాటు, చెక్ డ్యామ్‌లు కట్టాం. ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యా వ్యవస్థలో కూడా గతంలో డ్రామాలు చేశారు. విద్యా వ్యవస్థలోని బిల్లులు అన్నీ పెండింగ్‌లో పెట్టారు. వైకాపా ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లిందని చంద్రబాబు దుయ్యబట్టారు.ప్రతి త్రైమాసిక, ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి పర్యవేక్షిస్తున్నాం. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తాం. ఆస్తులు, భవిష్యత్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు. మూలధన వ్యయం చేయకపోవడంతో గతంలో ప్రాజెక్టులు ముందుకెళ్లలేదు. కూటమి అధికారంలోకి వచ్చాకే స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూలధన వ్యయం పెంచి ప్రాజెక్టులు చేపట్టాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతుల్లోకి పాలన తీసుకెళ్లాం. వైకాపా హయాంలో పీపీఏల రద్దుతో విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు వ్యయం చేశారు. కక్షపూరిత రాజకీయాలతో గత పాలకు ప్రజాధనాన్ని వృథా చేశారు. 2014-19 మధ్య 13.5 శాతంగా వృద్ధిరేటు ఉండేది. 2019-24 మధ్య కాలంలో అది 10.32 శాతానికి పడిపోయింది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తెచ్చాం. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. నాడు సూపర్ సిక్స్ తీసుకువచ్చామని... అయితే అభివృద్ధికి నిధులు లేవన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ బాగా తగ్గి అభివృద్ధి లేకుండా పోయిందని వెల్లడించారు. తరువాత అన్ని వ్యవస్థలను గాడిన పెట్టామన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను బాగా పెంచామని.. సుపరిపాలనకు టెక్నాలజీని అభివృద్ధి చేశామని అన్నారు. ఆగిపోయిన స్కీంలు అన్నింటినీ తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో చేపట్టామన్నారు. 18 నెలలుగా ప్రతి గంట, ప్రతి క్షణం కష్టపడ్డామన్నారు. 93 స్కీంలను మరలా రివైవ్ చేసినట్లు తెలిపారు. రూ.9000 కోట్ల సోలార్ విండ్ రెన్యూవబుల్ ఎనర్జీ కింద నాటి ప్రభుత్వం డబ్బులు పెంచేసిందని విమర్శించారు. కరెంటు ఛార్జీలు పెంచకుండా వ్యవస్థను నిలబెట్టామన్నారు. కరెంటు ఛార్జీలు ఈ ఏడాది కూడా పెంచమని... వచ్చే ఏడాది పెంచుకుంటామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో చాలా చోట్ల గ్రౌండ్ వాటర్ పెంచగలిగామన్నారు. ఏపీ బ్రాండ్ రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నదని.. పరిశ్రమలను వెళ్లగొట్టారని మండిపడ్డారు. విద్యా వ్యవస్థలో ఆంగ్ల మీడియం అని చెప్పి డ్రాపవుట్లను పెంచారన్నారు. ఆలిండియా లెవల్‌లో టాప్ ÷వ్ ఉన్న ఎడ్యుకేషన్ సిస్టంను టాప్ త్రీ లేదా వన్‌కు తీసుకువస్తామని స్పష్టం చేశారు. భూగర్భ జలాలను పెంచడం కూడా చేశామన్నారు. ఇటీవల జరిగిన ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పెట్టుబడుల గురించి అందరికీ తెలిసిందన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయం ఎలా పెరిగిందో చూస్తే రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతోందని అర్థమవుతోందన్నారు. ప్రజలకు ఈ విషయాలన్నీ తెలియాలనే ఉద్దేశంతో అన్నీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన తరువాత టీడీపీ అయిదేళ్లు అధికారంలో ఉందన్నారు. ఇక్కడ సరాసరి జీఎస్టీ 13.5 శాతం సాధించామని... కేంద్ర జీఎస్డీపీ కన్నా ఎక్కవ సాధించామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక 12.02 శాతం వృద్ధి సాధించామని.... ఆల్ ఇండియా లెవల్‌లో 9.8 శాతంగా ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాగా.. 2025-26 తొలి అర్థ సంవత్సరం అలాగే 2వ త్రైమాసికం ఫలితాలను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. స్థిర ధరల వద్ద నమోదైన ఆర్థిక వృద్ధి, రాష్ట్ర స్థూల ఉత్పత్తి, గ్రాస్ వాల్యూ అడిషన్, వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలు నమోదు చేసిన వృద్ధి గణాంకాలను విడుదల చేశారు. విభజన వల్ల రాష్ట్రానికి వ్యవస్థీకృతమైన నష్టం జరిగిందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. 2019-24 పాలన వల్ల వ్యవస్థలు డీఫంక్ట్ అయ్యాయని... రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయిందని తెలిపారు. గత పాలకుల విధ్వంస పాలన వల్ల గ్రోత్ రేట్ తగ్గి రూ.7లక్షల కోట్ల జీఎస్డీపీ కోల్పోయామని వెల్లడించారు. గ్రోత్ రేట్ లేకపోవటం వల్ల రూ. 76,195 కోట్ల ఆదాయం కోల్పోయామన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీలకు అప్పులు తేవటం వల్ల ప్రజాధనానికి నష్టం కలుగుతోందని చెప్పారు. రుణాల రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బ్రాండ్ తగ్గినప్పుడు వడ్డీ రేటు పెరిగిపోతుందని... తద్వారా రెవెన్యూ జీఎస్డీపీలో రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చారు. 25 ఏళ్ల క్రితం చేసిన ఐటీ పాలసీ వల్ల తెలుగు వాళ్ల తలసరి అదాయం గరిష్టస్థాయిలో ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు ఎలా పెంచాలన్నదే ఎప్పుడూ తన ఆలోచన అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఆ సమయంలో మాత్రమే పుల్మేడు మార్గంలోకి

(మొదటి పేజి (తరువాయి)

ఈ మేరకు ఇడుక్కి జిల్లా కలెక్టర్ డాక్టర్ దినేషన్ చెరువత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇతర మార్గాల సమయాల్లో కూడా మార్పులు జరిగాయి. అళుతక్కడవు నుండి ఉదయం 7 నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు, ముక్కుళి నుండి ఉదయం 7 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రవేశం ఉంటుంది. సత్రం మార్గం గుండా శబరిమల నుండి తిరిగి వచ్చే భక్తులను ఉదయం 8 నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు అనుమతిస్తారు. ఇటీవల పుల్మేడు మార్గంలో ఓ భక్తుడిపై అటవీ ఏనుగు దాడి చేసిన విషయం తెలిసిందే. ఏనుగులు, పులులు, అడవి దున్నలు వంటి అనేక వన్యప్రాణులకు ఈ సాంప్రదాయ తీర్థయాత్ర మార్గం నివాస స్థలం. ఈ వన్యప్రాణుల సంచారం దృష్ట్యా భక్తులకు భద్రత కల్పించడానికి అటవీ శాఖ అధికారులు మార్గం పొడవునా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. భక్తులు నిర్దేశించిన మార్గం నుండి పచ్చిక బయళ్లలోకి లేదా అడవుల్లోకి వెళ్లేందుకు అనుమతించరు.పశ్చిమ కనుమల స్వచ్ఛమైన గాలి, పచ్చదనం మధ్య అయ్యప్ప సన్నిధికి సాగే ఈ పవిత్ర యాత్ర ప్రతి భక్తుడినీ పులకరింపజేస్తుంది. సత్రం-పుల్మేడు మార్గంలో సాగే ఈ యాత్ర భక్తులకు మర్చిపోలేని అనుభూతిని ఇస్తుంది. పెరియార్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ గుండా అయ్యప్ప స్వామిని తలచుకుంటూ ముందుకు సాగే భక్తులకు అటవీ శాఖ, పోలీసులు, ఆరోగ్య శాఖ సిబ్బంది అడుగడుగునా తోడుగా ఉంటూ భద్రత కల్పిస్తున్నారు. సీతకుళం, జీరో పాయింట్, పుల్మేడు, ఉరక్కుళి వంటివి ఈ మార్గంలో ఉన్న రెస్ట్ పాయింట్స్.ఇక్కడ వేడి గంజి, పప్పు, టీ, అల్పాహారం ఉచితంగా అందిస్తారు. అత్యవసర వైద్య సహాయం కోసం ఆఫ్ రోడ్ అంబులెన్స్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. సత్రంలోని చెక్ పాయింట్ నుండి అనుమతించిన భక్తుల సంఖ్య, టోకెన్ నంబర్లను సరిపోల్చి, మార్గంలో ఎవరూ లేరని నిర్ధారించుకున్న తర్వాతే అధికారులు తమ విధులు ముగిస్తారు.

## నిర్వహణ లోపమే

# ఇండిగో సంక్షోభానికి కారణం




(మొదటి పేజి (తరువాయి)

ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు దారితీసిందని పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు.'ఇండిగో సంక్షోభం' నేపథ్యంలో రామ్మోహన్ నాయుడు సోమవారం పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం. పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్చలు జరపనున్నాం అని మంత్రి రాజ్యసభలో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించి ప్రకటన చేశారు. విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదు.ఈ వైఫల్యానికి ఏఎంఎస్ఎస్ సిస్టమ్ కారణం కాదు. డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించాం. ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చాం. అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదు. ఇక సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నాను. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదు. ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం. ఇదిలాఉంటే.. ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. కొద్దిరోజులుగా సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె.బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్ ఉన్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.

# ప్రజలకు టోపీ...

(మొదటి పేజి (తరువాయి)

మారిందని రాఘవులు వ్యాఖ్యానించారు. 2014-2024 మధ్యకాలంలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చింది 1.2 బిలియన్ డాలర్లేనన్నారు. రాగల 5ఏళ్లలో అంటే 2024-2029నాటికి 500 బిలియన్‌లు వస్తాయన్న ప్రచారం 'హెచ్చులు'గా కొట్టిపారేశారు. భూములు తీసుకోడానికి ఊదరగొట్టడం తప్ప ఇంకేమీ కాదన్నారు. 20ఏళ్ల క్రితం రైతుల నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో ఆదానీ కోసం 2800 ఎకరాలు, కాకినాడలో సెజ్‌ల కోసం 10వేల ఎకరాలు, అనంతపురంలో 8వేల ఎకరాలు లేపాక్షి కోసం, ప్రకాశం జిల్లా వినుకొండలో 30వేల ఎకరాలు ఇచ్చిన సంగతిని ఉటంకిస్తూ ఈ భూములన్నీ పెట్టుబడిదారుల స్పెక్యులేషన్ వ్యాపారానికి వాడుకున్నారు తప్ప ఈ ప్రాంతాల్లో ఏ పరిశ్రమ వచ్చిందని, భూములిచ్చిన రైతులకు ఏం పరిహారం ఇచ్చారంటూ ప్రశ్నించారు. డేటా సెంటర్లు అవసరమే కాని అందులో వచ్చే ఉద్యోగాలు 300 కంటే మించవని, గూగుల్‌కి చౌకగా నీరు, విద్యుత్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు పేరుతో గాలి, నీరు వారి ప్రయోజనం కోసం తప్ప ఉపాధి కల్పించేవి కాదన్నారు. ఆదానీ కోసమో టాటా కోసమో కాదని, రాష్ట్రం కోసం నిజంగా ఉపాధి కల్పించాలనుకుంటే ప్రపంచంలో ఉపాధి సృష్టించగల ఫుట్‌వేర్, గార్మెంట్, టెక్స్‌టైల్ ఇండస్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు పెట్టాలని రాఘవులు డిమాండ్ చేశారు. కాబట్టి ఇప్పటికే సేకరించిన భూములపై పరిశ్రమలు పెట్టేందుకు కేంద్రీకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం సలహాఇస్తుందన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం భూములు ఇవ్వాలే తప్ప అది ఆ భూములిచ్చే రైతులకూ ఉపయోగపడాలన్నారు. చంద్రబాబు పాలనలో ఏపి అభివృద్ధి సాధిస్తుందన కబుర్లు నిజం కావని, తెలంగాణ విడిపోయిన తర్వాత ఆ రాష్ట్రం కూడా అభివృద్ధి అయ్యిందేమీ లేదన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, గుజరాత్, యూపి దేశంలో ముందుకెళు న్నాయి కానీ ఎక్కువ కాలం చంద్రబాబు సిఎంగా ఉండి ఇంకా కబుర్లు చెప్పడం సరైంది కాదన్నారు. విశాఖ స్టీల్‌ఎ÷-లాంట్‌ను ఇంకా దిగజార్చి, కార్మికుల జీతాల్లో కోత పెట్టడానికే యాజమాన్యం ఉత్పత్తితో లింకు పెట్టి ఉద్యోగాలను కార్మికులు అంతిమంగా వదులుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యం చేస్తున్నాయని మండిడ్డారు. ప్రభుత్వ రంగంలో ఉంటుందని చెబుతూనే అన్ని నాశిరకం ముడిపదార్థాలే సరఫరా చేస్తుందని సున్నపు రాయయి, ఇనుప ఖనిజం, అన్నీ నాశిరకమేనన్నారు. నాణ్యత ఉక్కు ఉత్పత్తి చేయలేకపోతున్నారంటూ నింద మోపడం సరికాదన్నారు. ఉద్యోగులను నైతికంగా దెబ్బతీసే



కుట్రలను యాజమాన్యం కొనసాగిస్తుందని నాలుగునెలల జీతాలు రూ.400కోట్లు బకాయి పెట్టిందన్నారు. ఇలా పొగపెట్టి పొమ్మనేలాగ చేస్తుంటే అనివార్యంగా ఉద్యోగులు బయటకు పోతున్న స్థితి నెలకొందన్నారు. నిర్వాసితుల భూమిని ఎ÷-లాంట్ కోసం ఇచ్చారని దీంట్లో వేల ఎకరాలు ఉపయోగంలో లేదని, 8వేల మందికి ఇంకా ఉపాధి కూడా ఇవ్వలేదని భూమైనా ఇవ్వండి, ఉపాధైనా కల్పించండని నిర్వాసితుల డిమాండ్ న్యాయమైనదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిర్వాసితుల సమస్యను పరిష్కరించడానికి చర్చలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాఘవులు డిమాండ్ చేశారు. కీలక రంగాల్లో ప్రభుత్వ నియంత్రణలో ఉండాలి: విమానయాన సంక్షోభంపై రాఘవులు ్గదేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నామన్నారు. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని రాఘవులు ఎద్దేవా చేశారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసిందని ఇండిగో వాటిని అమలు చేయలేదన్నారు. అయినా కేంద్రం తగిన రీతిలో స్పందించకపోవడం వెనుక ప్రైవేట్ విమాన యాన సంస్థతో కుమ్మక్కయిందా? అని ప్రశ్నించారు. ఇదే అదునుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమవుతుందన్నారు.

# చర్చ కుదరదు

(మొదటి పేజి (తరువాయి)

రద్దయాయ్యాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే బెంగళూరు విమానాశ్రయం 117 సేవలను రద్దు చేసినట్లు తెలిపింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదల చుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది.

# రవాణా బంద్

(మొదటి పేజి (తరువాయి)

మారిందని చెబుతున్నారు.ఇప్పటివరకు రూ. 1,300 మాత్రమే ఫిట్‌నెస్ ఫీజుగా చెల్లిస్తుండగా, కొత్త నిబంధనల ప్రకారం ఏకంగా రూ. 33,000 చెల్లించాల్సి వస్తోంది. డీజిల్ ధరలు, టోల్ చార్జీలు, ఇతర నిర్వహణ ఖర్చులతో ఇప్పటికే నష్టాల్లో ఉన్న తమపై భారంగా మారాయని యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం తెచ్చిన ఈ నిబంధనలను రాష్ట్రంలో అమలు చేయకుండా ఆపే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అసోసియేషన్ వాదిస్తోంది.పాత వాహనాలపై అదనపు టెస్టింగ్, ఫిట్‌నెస్ చార్జీల పెంపును తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఫీజులు తగ్గించేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో 9వ తేదీ నుంచి ఆందోళన తీవ్రతరం చేస్తామని, వెనక్కి తగ్గేది లేదని హెచ్చరించారు. దీంతో.. సమయం దగ్గర పడుతుండటంతో.. సమ్మె విషయంలో రవాణా శాఖ ఏం చేస్తుందనేది కీలకంగా మారుతోంది.

# వృద్ధి సాధించలేదు

(మొదటి పేజి (తరువాయి)

ప్రభుత్వం ఉపాధి కల్పించలేకపోతోంది. ఎన్‌ఆర్‌ఆజీఎస్ ద్వారా పేదలకు పని దినాలు కల్పించలేని ఈ ప్రభుత్వం.. అద్భుతమైన ఉద్యోగాలు కల్పిస్తామని ఎలా హామీ ఇస్తుంది?.పేరెంట్స్ మీటింగ్ జరిగిన పాఠశాలలు ఐదేళ్ల క్రితం ఎలా ఉన్నాయో?.. ఇప్పుడు ఎలా ఉన్నాయో చంద్రబాబు గమనించారా.?. రాష్ట్రంలో సాగయ్యే ఈ పంటకు కనీస మద్దతు ధర లేదు. రైతులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాలు ఈ ప్రభుత్వంలో సమస్యలు ఎదుర్కొంటున్నాయి.మంత్రులు అకౌంటబిలిటీతో మాట్లాడాలి. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయింది. గడచిన 18 నెలల్లో రాస్తున్న క్రైమ్ రేట్ విపరీతంగా పెరిగిపోయింది. హత్యలు, మానభంగాలు చిన్నారులపై అఘాయిత్యాలు ఎక్కువైపోయాయి. ప్రజల తరపున పోరాటం చేస్తాం. అన్ని వర్గాలకు అండగా ఉంటాం" అని బొత్స అన్నారు.

# చంద్రబాబు ఆకాంక్ష

(మొదటి పేజి (తరువాయి)

తెలిసిందే.సందర్భంగా గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. తాను తప్పకుండా వస్తానని సీఎం చంద్రబాబు చెప్పారని కోమటిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు హాజరు కావాల్సిఉన్నా, ముందస్తు షెడ్యూల్ కారణంగా రాలేక పోయారు. హైదరాబాద్ ఫ్యూచర్‌సిటీ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండు రోజుల పాటు ఘనంగా జరగనుంది. ఇందుకోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 మంది అతిథులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానించింది. గ్లోబల్ సమ్మిట్‌లో వివిధ అంశాలపై 27 సెషన్లలో చర్చలు జరగనున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌కు ఆరు వేలమంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఓఆర్ఆర్ ఎగ్జిట్ గేటు నుంచి సమ్మిట్ వేదిక వరకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు చేస్తున్నారు. అతిథుల భద్రత దృష్ట్యా పోలీసులు ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టారు. ఈ సమ్మిట్ ద్వారా తెలంగాణకు ఎంతో విలువైన పెట్టుబడులు వస్తాయని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది.

# నెహ్రూతోనే గౌరవం

(మొదటి పేజి (తరువాయి)

వారసత్వాన్ని అడ్డుకోలేదని గౌరవ్ గొగోయ్ వ్యాఖ్యానించారు. వందేమాతరం గేయానికి ప్రాముఖ్యతను ఇచ్చింది, ఆ గేయానికి జాతీయ గేయం హోదాను కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తుచేశారు. ఏ అంశంపై మాట్లాడినా దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరును, కాంగ్రెస్ పార్టీ పేరును ప్రస్తావించడం ప్రధాని మోదీకి అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు.ఆపరేషన్ సింధూర్‌పై చర్చ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ నెహ్రూ పేరును 14 సార్లు, కాంగ్రెస పార్టీ పేరును 50 సార్లు ప్రస్తావించారని గొగోయ్ తెలిపారు. అదేవిధంగా 75వ రాజ్యాంగ దినోత్సవరం సందర్భంగా కూడా ప్రధాని మాట్లాడుతూ.. నెహ్రూ పేరును 10 సార్లు, కాంగ్రెస్ పేరును 26 సార్లు ప్రస్తావించారని చెప్పారు. వందేమాతరం గేయానికి ప్రాముఖ్యతనిచ్చిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు.

## ఢిల్లీ విమానాశ్రయంలో

# భారీగా గంజాయి పట్టివేత



దేశ రాజధాని ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు సోమవారం భారీగా విదేశీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి ఢిల్లీకి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల లగేజీ బ్యాగుల్లో దాచిపెట్టి గంజాయిని తరలించే ప్రయత్నం చేస్తుండగా కస్టమ్స్ సిబ్బంది గుర్తించారు. అధికారులకు స్కానింగ్ సమయంలో అనుమానం రావడంతో ఆ ఇద్దరి బ్యాగులను సోదా చేయగా అందులో పెద్ద మొత్తంలో గంజాయి బయటపడింది. అధికారులు స్వాధీనం చేసుకున్న విదేశీ గంజాయికి అంతర్జాతీయ మార్కెట్‌లో దాదాపుగా రూ.15 కోట్లు విలువ ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గంజాయిని స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నించిన కేటుగాళ్లను అధికారులు అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. విదేశీ మార్గాల ద్వారా డ్రగ్స్ రవాణా పెరుగుతున్న నేపథ్యంలో ఎయిర్‌పోర్ట్‌లో తనిఖీలను మరింత కఠినతరం చేసినట్లు కస్టమ్స్ వర్గాలు వెల్లడించాయి.



మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ ప్రజలు

## తాగునీటి సమస్య పరిష్కరించండి

**మున్సిపల్ కమిషనర్‌కు వినతి..**

**గుత్తి, డిసెంబర్ 8 :**
గుత్తి మున్సిపాలిటీ పరిధి మాలవాడలో నెలకొన్న తాగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకు కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. గత కొంతకాలంగా తమ కాలనీకి తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని దీంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కాలనీకి చెందిన పలువురు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో అధికారులు ఏర్పాటు చేసిన తాగునీటి పైప్లైన్ శిథిలావస్థకు చేరుకొని నీటి సరఫరా లో అప్పుడప్పుడు సమస్యలు తలెత్తుతున్నాయని వాటిని పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది పద్ధతిగా వ్యవహరించడం లేదని కాలనీకి చెందిన జనసేన నాయకులు చిన్న వెంకటేశం సిపిఎం నాయకులు మల్లికార్జున తో పాటు పలువురు కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించాడు. సమస్యను తొలితగతిన పరిష్కరించకపోతే త్వరలో మరి ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు

## సిఐటియు జాతీయ మహాసభలు విజయవంతం చేయాలి

**బేతపల్లి పీహెచ్సీలో గోడపత్రికలు విడుదల ..**

**గుత్తి, డిసెంబర్ 8:**
త్వరలో జరగనున్న సిఐటియు జాతీయ మహాసభల వాల్‌పోస్టర్లను సోమవారం మండల పరిధిలోని బేతపల్లి పిహెచ్సిలో సిఐటియు, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి నాగమణి, సీఐటీయూజిల్లా సహాయ కార్యదర్శి సి రమేష్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రమీల మాట్లాడుతూ ఆశా వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,పేద ప్రజలకు ఆరోగ్యసేవలు అందిస్తున్న ఆశావర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, కమ్యూనిటీహెల్త్ వర్కర్స్ ని ఆశాలుగా మార్పుచేయాలని, అన్నిరకాల సెలవులు, దహనసంస్కారాల ఖర్చులు ఇవ్వాలని కోరారు. 20 సంవత్సరాలుగా ఆరోగ్యశాఖలో పని చేస్తున్న ఆశావర్కర్లకు సెలవులు లేకపోవడంతో అనారోగ్యాల పాలౌతున్నారు. కావున అంగన్వాడీలకు అమలవుతున్న అన్ని రకాల సెలవులు ఆశావర్కర్లుకు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం చెల్లించే 10 వేలలో నెలలో పిహెచ్‌సిలు, ఆసుపత్రులకు వెళ్ళడానికి 3, 4 వేలు ఖర్చులవుతున్నాయన్నారు. సంబంధంలేని పనులు చేయించడం, అధిక జనాభాలో పనిచేయటం వలన ఆశావర్కర్స్ తీవ్ర పనిఒత్తిడికి గురౌతున్నారన్నారు. ఆశావర్కర్స్ సమస్యలు సానుకూలంగా పరిశీలించి ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు.



వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

## వైకాపా నేతలకు పరామర్శ

**మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి ..**

**తాడిపత్రి, డిసెంబర్ 8:**
అనంతపురంలో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారిని మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి సోమవారం పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకట నారాయణ రెడ్డిని, అలాగే పాము కాటుకు గురైై ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కండ్లగూడూరు గ్రామానికి చెందిన వీరనారాయణ కుమారుడిని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరామర్శించారు. పాము కాటుకు గురైన బాలుడికి ఆర్థిక సాహాయం అందజేశారు.



వైకాపా నేతను పరామర్శిస్తున్న మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి
పాము కాటుకు గురైన బాలునికి ఆర్థిక సహాయం చేస్తున్న దృశ్యం

## మహిళలు స్వశక్తితో జీవనోపాధి కల్పించుకోవాలి

**మహిళలకు ఉచితంగా తోపుడుబండ్లు పంపిణీ**
**విఆర్ రామిరెడ్డి, విఆర్ వెంకటేశ్వర్ రెడ్డి..**

**తాడిపత్రి, డిసెంబర్ 8:**
పట్టణంలో నిరుపేద మహిళలకు ఉచితంగా తోపుడుబండ్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి, విఆర్ వెంకటేశ్వర్ రెడ పంపిణీ చేశారు. పట్టణంలో సోమవారం వైకాపా నియోజకవర్గ మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి, విఆర్ వెంకటేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో 5 మంది నిరుపేద మహిళలకు 5 తోపుడు బండ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా విఆర్ రామిరెడ్డి, విఆర్ వెంకటేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ ఒక్కొక్క తోపుడు బండి ఖరీదు 20వేల రూపాయలు కాగా, 5 తోపుడుబండ్లకు లక్ష రూపాయల విలువచేసే తోపుడుబండ్లను ఉచితంగా నిరుపేద మహిళలకు పంపిణీ చేశామన్నారు. మహిళలు స్వశక్తితో జీవనోపాధి కల్పించుకుని సంతోషంగా జీవించాలనే లక్ష్యంతో తాను, తన కుటుంబ సభ్యులు సేవాభావంతో ఈ కార్యక్రమాన్ని చేశామన్నారు. మహిళలు సమాజంలో గౌరవంగా బ్రతకాలన్న ఆశయంతో సేవా కార్యక్రమాలన్నీ చేస్తున్నామన్నారు. తాను, తన కుటుంబం ఏదో లబ్ధి పొందాలని ఆశించి కానీ, ఏదో లబ్ధి చేకూరుతుందోనని ఆశించి సేవ చేయడం లేదన్నారు. గతంలో తాము వందలాదిమంది పేదలకు తాడిపత్రి పట్టణంలో వడ్డీ లేని రుణాలు ఇచ్చి వారి కుటుంబాలకు జీవనోపాధి కల్పించామన్నారు. తాడిపత్రి నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడిన ప్రాంతాలలో త్రాగునీటి ట్యాంకర్లను ఏర్పాటు చేశామని, బాధిత నిరుపేదలకు ఉచిత అంబులెన్స్ లను ఏర్పాటు చేశామన్నారు. అలాగే పేద ఆటో కార్మికులకు కూడా డౌన్ పేమెంట్ కట్టి 450 ఆటోలు, ఆటోలతోపాటు డ్రైవింగ్ లైసెన్స్, యూనిఫామ్ లను ఆటో డ్రైవర్లకు పంపిణీ చేశామన్నారు. తాడిపత్రి పట్టణంలో రానున్న రోజులలో కూడా విడతలవారీగా నిరుపేదలకు సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పేరం ఆదినారాయణ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జయరాం, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




విలేఖరులతో మాట్లాడుతున్న విఆర్ రామిరెడ్డి, విఆర్ వెంకటేశ్వర్ రెడ్డి
తోపుడు బండ్లు ఉచితంగా పంపిణీ చేస్తున్న దృశ్యం

# ఎర్రవంక ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

**జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు వినతిపత్రం..**
**మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ..**

**తాడిపత్రి డిసెంబర్ 8:**
తాడిపత్రిలో ఎర్రవంక ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కోరారు. ఈ మేరకు అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ ఆనంద్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. తాడిపత్రి పట్టణం పుట్లూరు రోడ్‌లోని టి.టి.డి కల్యాణ మండపం నుండి కడప రోడ్ ఐశ్వర్య విల్లాస్ వరకు ఉన్న బైపాస్ రోడ్ పక్కన ఎర్రవంకపై జరుగుతున్న అక్రమాల విషయమై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కలెక్టర్ ఆనంద్‌కి వినతిపత్రం అందజేశారు. ఎర్రవంకను పరిశీలించి, రెవెన్యూ, మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ శాఖలతో సర్వే నిర్వహించి, ఎర్ర వంక ప్రాంతంలో వెలిసిన అక్రమ నిర్మాణాలు, ప్లాట్లను తొలగించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు.
అనంతరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ ఈరోజు గ్రీవెన్స్ డేలో ఎర్రకాలువ ప్రక్క గ్రామం నుంచి 15 కిలోమీటర్ల దూరం నుండి తాడిపత్రి మీదుగా వర్షాకాలంలో ఉధృతంగా ఎర్ర వంక ప్రవహిస్తుందందని తెలిపారు. ఆ ఎర్ర వంక పరంబోకు భూములన్ని ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం జరుగుతుందన్నారు. ఎర్ర వంకను సర్వే చేసి దాన్ని బౌండరీలను వేయించాలని కోరామన్నారు. వర్షాకాలంలో ఎర్ర వంక వలన 2,3 కాలనీలు, స్కూళ్లు, టీడీపీ కళ్యాణం మునగడం జరుగుతుందన్నారు. ఈ మధ్యకాలంలో వర్షానికి స్కూల్ కు సెలవలు ప్రకటించారాని, దీనిపైన సర్వే వేసి, దర్యాప్తు చేసి, ఎర్ర వంక ముందు కొలతలు ఎలా ఉన్నాయో అదేవిధంగా చేయాలని చెప్పడం జరిగిందన్నారు. కలెక్టర్ అక్కడ ఉన్నటువంటి ట్రైనింగ్ కలెక్టర్ కు ఫార్వర్డ్ చేసి, ఆయనతోనే చెప్పి చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఈ మధ్యకాలంలో గాంధీనగర్ నుంచి ఒక డ్రైనేజ్ తీశారని, దాంతోపాటు పట్టణంలో ఉన్నటువంటి ఈ డ్రైనేజ్ కాలువలన్నీ పరిశీలించి ఎక్కడైనా ఎంక్రోజ్‌మెంట్ ఉంటే అవన్ని తీసేస్తే తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ సమస్య లేకుండా పోతుందని తెలిపారు. ఇది నేను ఎమ్మెల్యేకి, చైర్మన్ కి విన్నవించేది ఒక్కటే అన్నారు. ఎందుకంటే వారికి అసాంఘిక కార్యక్రమాలమీద ఉన్నటువంటి శ్రద్ధను అభివృద్ధిపై చూపిస్తే మంచిదన్నారు. ఈ డ్రైనేజీలు, ఈ ఎర్ర వంక పరంబోకులపై శ్రద్ధ చూస్తే మంచిదని చెప్పడం జరిగిందన్నారు. శివ నగర్, వాణి స్కూల్, టీడీపీ కళ్యాణ మండపాలను కాపాడటంతోనూ, ఇది భవిష్యత్తులో పట్టణ శివారులోని కాలనీలు మునిగి పోకుండా కాపాడిన వారమవుతామన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న
మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## ఆసుపత్రి వద్ద పేదలకు నిత్యసురభి అన్నదానం

**అనంతపురం రూరల్, డిసెంబర్ 8 :**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ శ్రీమతి.డాక్టర్ .ఎస్. నిర్మలమురళి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. తన తల్లిదండ్రులు శ్రీమతి రాణి ప్రమీల మల్లికార్జున పెళ్లి రోజు, నాన్న పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం చేశామన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ శారద బుక్ స్టాల్ యజమాని శివ రాజ ప్రసాద్ ు సహకరించారన్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజల ఆకలి తీర్చడం సంతోషంగా ఉందన్నారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్నవారికి సహాయం చేయాలని కోరారు. ఇవాళ దాదాపు 200 మందికి అన్నదానం చేసామన్నారు. పేదల ఆకలి తీర్చడం అదృష్టంగా భావించి వీలున్న ప్రతి ఒక్కరు అన్నదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబులపతి, కిష్టప్ప , నబిరసూల్, చంద్రశేఖర్ , రవికుమార్, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రి వద్ద అన్నదానం చేస్తున్న నిత్యసురభి ట్రస్టు సభ్యులు

## ఇంటి పట్టాల సమస్య పరిష్కరించాలని ఆందోళన

**తహసీల్దార్‌కు వినతి..**

**గుత్తి, డిసెంబర్ 8:**
పట్టణ శివారు అనంతపురం రోడ్‌లో గతంలో ప్రభుత్వం తమకి ఇచ్చిన ఇళ్ల పట్టాల స్థానంలో రెవెన్యూ అధికారులు వేరొకరికి భూములు కేటాయించాలని, దీంతో తాము ఇళ్ల పట్టాలు ఉన్నప్పటికీ అక్కడ ఇల్లు నిర్మించుకోలేకపోతున్నామని తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలువురు సోమవారం గుత్తి తహసీల్దార్‌కు గ్రీవెన్స్ సెల్లో వినతిపత్రం అందించారు. రెవెన్యూ అధికారులు తమ సమస్యను పరిష్కరించడంలో గత పది సంవత్సరాలుగా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా తాము రెవిన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్న అధికారులు ఏదో కారణాలు చెప్పి తమ ను తిరిగి పంపుతున్నారన్నారు. రెవెన్యూ రికార్డుల్లో పట్టాను ఇచ్చినట్లు ఉందని అయితే గతంలో ఇక్కడ పనిచేసిన ఓ రెవెన్యూ అధికారి తమ స్థలంలో పట్టణానికి చెందిన పలువురు బడా నాయకులకు పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేశారన్నారు. పేదలైన తమ పేరున ఉన్న ఇళ్ల పట్టాలను రద్దు చేయకుండా కనీసం తమకు సమాచారం ఇవ్వకుండా పట్టణానికి చెందిన పలువురు సంపన్న వర్గాలు చెందిన వారికి ఆ స్థలంలో పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారన్నారు. నేడు తాము అక్కడికి వెళ్లి తమ స్థలాల్లో ఇల్లు పట్టాలు వేసుకోవడానికి ప్రయత్నించగా తమకు ప్రభుత్వం మంజూరు చేసిందని ఈ భూమిపై మీకు ఎలాంటి హక్కు లేదని భూ యజమానులుగా చెప్పుకుంటున్న సంపన్న వర్గాల వరకు తమపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు అన్నారు. సమస్యను పరిష్కరించాల్సిందిగా గతంలో తాము అనంతపురం జిల్లా కలెక్టర్కు మరియు ఆర్డీవో ఒక ఫిర్యాదు చేశామని సమస్యలు పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఉన్నతాధికారులు సూచించినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ దరఖాస్తులను గ్రీవెన్స్ సెల్ లో తీసుకొని తమకు న్యాయం చేయాల్సిందిగా అధికారుల వద్దకు వెళ్లగా గతంలో ఇళ్ల పట్టాలు కొరకు దరఖాస్తు చేసుకున్నారు కదా వాటిని పరిశీలించి న్యాయం చేస్తామని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు బడా రాజకీయ నాయకులు ఒకటిగా తయారై తమ సమస్యను పరిష్కరించడంలో కనీసం బాధ్యతగా వ్యవహరించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చేతులు పొందిన పలువురు పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఇళ్ల పట్టాల కోసం తహసీల్దార్ కార్యాలయం వద్ద
నిరసన వ్యక్తం చేస్తున్న పేదలు



ఇళ్ల పట్టాల కోసం తహసీల్దార్ కార్యాలయం వద్ద
మాట్లాడుతున్న నిరుపేదలు

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా**

## వైయస్సార్ సిపి కోటి సంతకాల సేకరణ

**గుత్తి, డిసెంబర్ 8:**
గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం, 7వ వార్డులో వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమం నందు మున్సిపల్ వైస్ చైర్మన్ బిందె వరలక్ష్మి సీనియర్ నాయకులు జిఎం భాషా కె యం రంగనాయకులు గురు ప్రసాద్ యాదవ్ తో పాటు పలువురు కార్యక్రమంలో పాల్గొన గా అందులో భాగంగానే 7 వార్డు కౌన్సిలర్ వి.వరద రాజులు మరియు 7వ వార్డు ఇన్చార్జి కేయం. రంగనాయకులు అరుణ్ కుమార్,మహిళ నాయకురాలు పద్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్లో భాగంగా మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చెయ్యాలని చూస్తుందని అలాగే జరిగితే జరిగే నష్టాలను ప్రజలకు తెలియజేశారు. ఈ మెడికల్ కాలేజీల వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేశారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు భాస్కర్ బాబు రవితేజా నరసింహులు,జయరాంఅఖిల్ పూల సలీమ్అఖిల్ వలంటీరి చిన బాబు తదితరులు పాల్గొన్నారు.



గుత్తి ఆర్ఎస్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో
పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు



గుత్తి ఆర్ఎస్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో
పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## ఎంపీ సీఎం రమేష్ నాయుడు మాతృమూర్తికి నివాళులు

**ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ..**

**తాడిపత్రి, డిసెంబర్ 8:**
అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడు మాతృమూర్తి కొద్ది రోజుల క్రితం ఎర్రగుంట్ల మండలం పొట్లదుర్తి గ్రామంలో మరణించగా సోమవారం శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి, ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



వీధి కుక్కలను వాహనంలో తరలిస్తున్న దృశ్యం

## తాడిపత్రిలో తీరనున్న వీధికుక్కల బెడద

**తాడిపత్రి, డిసెంబర్ 8:**
తాడిపత్రి పట్టణంలో వీధి కుక్కల బెడద తీరనుంది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు నియోజకవర్గ శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి ప్రత్యేక చొరవతో పట్టణంలో వార్డుల వారీగా కుక్కలను పట్టుకొని అనంతపురం తరలిసున్నారు. అక్కడి పశువుల ఆసుపత్రిలో వ్యాక్సిన్, స్టెరైజేషన్ చేయించి తిరిగి పట్టణంలో వదులుతారు. ఈ కార్యక్రమం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



తహసీల్దార్ వినతి పత్రం
అందజేస్తున్న వైసిపి నాయకులు

## భూమి సమస్య పరిష్కరించాలి

**తహసీల్దార్‌కు వైసీపీ నాయకుల వినతి..**

**గుత్తి, డిసెంబర్ 8 :**
గుత్తి మండల పరిధిలోని వేరువేరు ప్రాంతాల్లో నెలకొన్న భూమి వివాదాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం గుత్తి తహసీల్దార్ పుణ్యవతికి వైఎస్ఆర్సిపి నాయకులు వినతిపత్రం అందజేశారు. వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు అనంతపురం జిల్లా పరిషత్ మాజీ కోషన్స్ సభ్యులు ఖాజమైనుద్దీన్ ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు మండల పరిధిలోని శ్రీపురం మరియు మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో గల భూవివాదాలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. తమ గత కొంతకాలంగా తహసీల్దార్‌కార్యాలయం చుట్టూ తిరగలేక తీవ్ర అసౌకర్యానికి లోన్ కావాల్సి వస్తుందని తీవ్రంగా ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. దీంతో తహసీల్దార్ పుణ్యవతి మాట్లాడుతూ వీలైనంత త్వరలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని హామీఇచ్చారు



మాట్లాడుతున్న స్వామిదాస్

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలి

**అనంతపురం కల్చరల్ డిసెంబర్ 8:**
అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ సర్వసభ్య సమావేశం, సపోజ్ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఉదయం 10 గంటలకు అనంతపురంలోని సోమనాథనగర్ సిల్యోము ఏజీ చర్చిలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఫెలోషిప్ హానరబుల్ ప్రెసిడెంట్ రెవ.యం. తిమోతిరావు పాల్గొని వాక్యసందేశం అందించారు. ఈ సందర్భంగా ఈటె స్వామిదాసు మాట్లాడుతూ స్వయం ఉపాధి సబ్సిడీ లోన్లు, విదేశీ విద్య, పాస్టర్లకు గౌరవ వేతనం, జెరూసలేం యాత్ర, పాస్టర్లకు మ్యారేజ్ లైసెన్స్ మూడు సంవత్సరాల ఉన్న కాల పరిమితిని 10 ఏళ్లకు పెంచి రెన్యువల్ చేసుకున్నందుకు అవకాశం కల్పించారని, చర్చి నిర్మాణాలకు నిధులు, బరియల్ కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు నిధులుమంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రెసిడెంట్ యెషయా , వైస్ ప్రెసిడెంట్ సి.అనిల్ కుమార్, సెక్రటరీ వరప్రసాద్ ,పాస్టర్ కురియన్ డానియల్, సలహాదారులు. రెవ నెహెమ్యా నాయక్ ,రెవ ఎస్.బి.సచార్ , రెవ. ప్రతాప్ కుమార్ , పాస్టర్ ఆడమ్ ,పాస్టర్ డేనియల్ కొండయ్య , పాస్టర్ డేవిడ్ రాజు , పాస్టర్ జీవరత్నం ,పాస్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ ఐ వీరేష్

## 9 మంది జూదరుల అరెస్టు

*9,400 నగదు స్వాధీనం*

**రొళ్ల, డిసెంబర్ 8 :**
మండలంలోని చిగమతిగట్ట గ్రామ పొలిమేరలో జూద కేంద్రం పై దాడి చేసి 9 మంది జూదారులు అరెస్టు చేసి వారి నుంచి 9,400 నగదు స్వాధీనం చేసుకొనట్లు ఎస్ ఐ వీరేష్ తెలిపారు. మొత్తం 10 మంది జూదారులు పేకాట ఆడుతుండగా ఒకరు పారి పొగ మిగిలిన 9 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న రూ.9,400 నగదు స్వాధీనం చేసుకుని 10 మంది పై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

## వీరాంజనేయస్వామి ఆలయం హుండీ లెక్కింపు

*హుండీ ద్వారా 17,260 ఆదాయం..*

**రొళ్ల, డిసెంబర్ 8 :**
: మండలంలోని టీడీ పల్లి గ్రామంలో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో సోమవారం హుండీలోని నగదును లెక్కించారు.. ఆలయంలో నూతనంగా విగ్రహం ప్రతిష్టించి నెల రోజులు అయింది. రూ. హుండీ ద్వారా ఆదాయం వచ్చిన నగదు సోమవారం గ్రామప్రజలు కలిసి లెక్కించగా 17,260 ఆదాయం వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.



హుండీ నగదును లెక్కిస్తున్న దృశ్యం

## దీపికకు ఘన సన్మానం

*మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్ ..*

**రొళ్ల, డిసెంబర్ 8 :**
స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ల ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలో భారీ బహిరంగ ర్యాలీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బహిరంగ సభ, దీపికకు సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, సినీ హీరో సాయికుమార్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి,పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్ దీపికకు శాలువా కప్పి సన్మానించిన ప్రత్యేక అభినందనలు తెలిపారు.



కెప్టెన్ దీపిక ను సన్మానిస్తున్న మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్

## బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

*కెనరా బ్యాంకు మేనేజర్ హరీష్ ..*

**రొళ్ల, డిసెంబర్ 8 :**
మహిళా స్వయం సహాయ సంఘాలకు అందించే బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కెనరా బ్యాంకు మేనేజర్ హరీష్ తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయం లో సోమవారం మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు నుండి విరివిగా రుణాలు మంజూరు చేస్తామని ఆ రుణాలను దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదిగి సకాలంలో రుణాలు చెల్లించాలని మేనేజర్ హరీష్ తెలిపారు. తక్కువ వడ్డీ కే అందిస్తున్న రుణాలను పొంది జీవనోపాదిని మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సిసిలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్ హరీష్

# జగనన్న లేఅవుట్‌లో అక్రమ నిర్మాణాలు

**డ్రైనేజీ, రోడ్డు కోసం వదిలిన కోసు స్థలాల్లో నిర్మాణాలు ..**
**కూటమి నేతల అండతో కబ్జాలు..**
**వైఎస్ఆర్సిపి నేతల ఫిర్యాదు..**

**బత్తలపల్లి, డిసెంబర్ 8 :**
బత్తలపల్లిలో జగనన్న లే అవుట్‌కు కేటాయించిన స్థలంలో, ఇళ్లకు పట్టాలి ఇవ్వగా మిగిలిన కోసు (మిగులు) స్థలాలు, రోడ్డు విస్తరణ కోసం ఉంచిన స్థలాల్లో అధికార కూటమి నాయకుల అండదండలతో కొందరు దౌర్జన్యంగా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని వైఎస్ఆర్సిపి నేతలు ఆరోపించారు. ఈ అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కోరుతూ సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో తహసిల్దార్ స్వర్ణలతకు వినతిపత్రం సమర్పించారు. వివరాల్లోకి వెళితే గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్ల నిర్మాణం కోసం తాడిపత్రి రోడ్డుకు ఆనుకొని ఈ లేఅవుట్ ను వేశారు. ఇంటి పట్టాలు పంపిణీ చేసేటప్పుడు, ఒక్కొక్కరికి ఒకటిన్నర సెంటు స్థలం ఇవ్వగా, మిగిలిన కోసు స్థలాలను ఖాళీగా ఉంచారు. ఆ కోసు స్థలాలలో కాలనీ లో డ్రైనేజీ నిర్మాణం చేపట్టేందుకు, అలాగే తాడిపత్రి రోడ్డు విస్తరణ జరిగితే ఉపయోగపడేందుకు ఈ స్థలాలను గత ప్రభుత్వం వదిలినట్లు వైఎస్ఆర్సిపి నేతలు వివరించారు. అయితే, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమినేతల అండతో కొందరు, తమ ఇంటి ముందు ఉన్న ఈ మిగులు స్థలాలను (నెంబర్ లేని ప్లాట్లు), రోడ్డు విస్తరణకు కేటాయించిన స్థలాలను కూడా కలుపుకొని దౌర్జన్యంగా నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఆరోపించారు. ఈ అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడానికి వెళ్లిన కాలనీవాసులను కూటమినేతలు తాము అధికారంలో ఉన్నామని మమ్మల్ని అడ్డుకునే అధికారం ఎవరికి లేదని అంటూ దుర్భాషలాడుతున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. గత వారం రోజుల క్రితం కాలనీవాసులు అక్రమ నిర్మాణాలను అడ్డుకున్నప్పటికీ, మళ్లీ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ సమస్యను కాలనీవాసులు వైఎస్ఆర్సిపి నేతల దృష్టికి తీసుకురావడంతో, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ కుమార్, నియోజవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షులు షరాబ్ యోగానంద ఆచారి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, పొట్ల మరి సర్పంచ్ అక్కిం దామోదర్, గ్రీవెన్స్ వింగ్ అధ్యక్షులు ఈడిగ కాసెప్ప, మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ షాషు, మైనార్టీ నాయకులు నడిమింటి షేక్షావలి, బాబావాలి, వాల్మీకి సంఘం రాయలసీమ ఇన్చార్జ్ బోయ సాంబ, కొండారుపల్లి ఈశ్వరయ్య, ఎస్సీ సెల్ నాయకులు ముసలప్ప తదితరులు తాహసిల్దార్ ను కలిశారు. ఫిర్యాదును స్వీకరించిన తహసిల్దార్ స్వర్ణలత స్పందిస్తూ, అక్రమ నిర్మాణాలు ఎవరు చేపట్టిన చర్యలు తీసుకుంటామని, ఆ స్థలంలో నిర్మాణ పనులు జరగకుండా చూస్తామని వైఎస్ఆర్సిపి నేతలకు హామీ ఇచ్చారు.



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పిస్తున్న వైఎస్సార్సీపీ నేతలు



బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ. దీపికకు చెక్కు అందిస్తున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ

# దేశ ముద్దుబిడ్డ దీపికకు ఘన సన్మానం

**తరలివెళ్లిన అగళి మండల నాయకులు..**

**అగళి,మడకశిర, డిసెంబర్ 8 :**
మడకశిర పట్టణంలో జరిగిన కార్యక్రమంలో అంధుల మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపికను పలువురు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ , ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సన్మానం కార్యక్రమం నకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, సినీ హీరో సాయికుమార్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, బ్లైండ్ క్రికెట్ సంస్థ స్వచ్ఛంద సంస్థ కోచ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమారి దీపిక భారత దేశ గొప్పతనాన్ని, రాష్ట్రాన్ని ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాని ప్రపంచానికి పరిచయం చేసి జిల్లాలో ఉన్న మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం తంబాలహట్టి గ్రామాన్ని ప్రపంచ నలుదిక్కుల నుంచి చూసే విధంగా తన సత్తాను అందుల టి20 వరల్డ్ కప్పు గెలవడంలో తన ప్రతిభను కనబరిచి ప్రపంచవ్యాప్తంగా మడకశిర పేరును మారు మ్రోగే విధంగా గుర్తింపు తెచ్చిన దీపిక ను విద్యార్థులు అందరూ ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మీరు కూడా ఒక్కొక్క దీపిక లాగా మడకశిర ప్రాంతానికి పేరు తీసుకురావాలన్నారు. దీపికకు పుట్టపర్తి జిల్లా కేంద్రంలో 10 ఇంటి స్థలం, మంత్రి సవితమ్మ తన నెల జీతం రెండు లక్షల 16 వేలు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తన సొంత నిధులు 2 లక్షలు, మడకశిర యాదవ సంఘం 2 లక్షలు ఐదు మండల సింగల్ విండో అధ్యక్షులు ఒక లక్ష, కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ 50 వేలు అగళి జడ్పిటిసి ఉమేష్ 10 వేలు బహుమతి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఛైర్మన్ జడ్పిటిసి సభ్యులు సింగిల్ విండో అధ్యక్షులు అన్ని మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు,మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శిల్పా కెంచు యాదవ్, ఎం ఆర్ శివరాములు,అన్ని అనుబంధ కమిటీ నాయకులు,కూటమి నాయకులు,క్రీడ అభిమానులు ప్రభుత్వ ప్రైవేటు కళాశాల పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అగలి మండలం నుండి టిడిపి నాయకులు జడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మార్కెట్ డైరెక్టర్లు శిల్పకెంచు యాదవ్, ఎం ఆర్ శివరాములు, మండల క్లస్టర్ కోకన్వీనర్ కమ్మరి శివన్న, మాజీ ఎంపీపీలు బసవరాజు, నరసింహప్ప, మల్లేష్, మాజీ సర్పంచ్ నింగన్న,మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయప్ప,నాయకులు విశ్రాంత ఉద్యోగి చిక్కప్పయ్య, నాగరాజు,మల్లయ్య, రాజగోపాల్,భూతరాజు,మహేష్, బిజెపి మండల అధ్యక్షులు విక్టోరియా రాణి, నాయకులు దొడ్డరంగేగౌడ్, కార్యకర్తలు మండల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.



దీపిక, దీపిక తల్లిదండ్రులను సన్మానించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి . దీపిక సన్మాన కార్యక్రమానికి తరలివెళ్తున్న మండల నాయకులు


# ఎరువుల దుకాణాల తనిఖీ

**మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అబ్దుల్ హక్ ..**

**నల్లమాడ, డిసెంబర్ 8:**
నల్లమాడ మండలంలోని పలు ఎరువుల దుకాణాలను మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అబ్దుల్ హక్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలోని కొన్ని ఎరువులు, రసాయన మందుల శాంపుల్స్ ను ల్యాబ్ కు తరలించారు. అమ్మకాలకు సంబంధించి స్టాక్ రిజిస్టర్, సేల్స్ రిజిస్టర్లను పరిశీలించారు. ఎరువుల దుకాణాల నిర్వాహకులు రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే అమ్మకాలు కొనసాగించాలని సూచించారు. ఎవరైనా రైతులు చెరువుల దుకాణాల లో అక్రమాలు, అత్యధిక ధరల వసూళ్లకు సంబంధించి తమకు ఫిర్యాదు చేస్తే ఎరువుల దుకాణాలపై శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని శ్రీనివాస ఫర్టిలైజర్స్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, హనుమాన్ ఫర్టిలైజర్స్ లతోపాటు పెస్టిసైడ్స్ దుకాణాలను తనిఖీ చేశారు.



మండలంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అబ్దుల్ హక్



నల్లమాడ మండలంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అబ్దుల్ హక్

## దేశ ముద్దుబిడ్డ దీపికకు ఘనంగా సన్మానం

*రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వివిఎం పాండురంగప్ప ..*

**రొళ్ల, డిసెంబర్ 8 :**
ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలో భారీ బహిరంగ ర్యాలీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బహిరంగ సభ, దీపికకు సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, సినీ హీరో సాయికుమార్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి,పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వివిఎం పాండురంగప్ప దీపిక ను శాలువా కప్పి సన్మానించిన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈవేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన సినీ హీరో సాయి కుమార్‌ను శాలువా కప్పి సన్మానించారు.



సినీ హీరో సాయి కుమార్ ను సన్మానిస్తున్న రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వివిఎం పాండురంగప్ప



కెప్టెన్ దీపికను సన్మానిస్తున్న రాష్ట్ర వక్కలిగ కన్వీనర్ వివిఎం పాండురంగప్ప

## కౌశల్ -2025 జిల్లా స్థాయిలో సత్తా చాటిన అగళి విద్యార్థులు

**అగళి, డిసెంబర్ 8:**
జిల్లా స్థాయిలో సోమవారం జరిగిన కౌశల్ –2025లో అగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానంలో విజయం సాధించారు. జిల్లా స్థాయి విజేతలైన బి దీక్షత, జి సంజనలు సత్య సాయి జిల్లా విద్యా శాఖధికారి క్రిష్ణప్ప డెప్యూటీ డి ఇ ఓ జాన్ రెడ్డప్ప, డి ఎస్ ఓ తనూజ్ కుమార్ చేతుల మీదుగా నగదు, మోమెంటో, ప్రశంసా పత్రములు" అందుకున్నారు. ఈసందర్భంగా గైడ్ టీచర్ షబ్బీర్, మహమ్మద్ అలీ ప్రధానోపాధ్యాయులు పి.మస్తాన్ ఖాన్ ప్రశంస పత్రాలు అందుకున్నారు.





డీఈవో నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



డీఈవో నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



మి హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆఖండ -2 తాండవం సినిమా విజయవంతం సాధించాలని పూజలు నిర్వహించిన

## శ్రీ సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

*అఖండ టీం సభ్యులు..*

**అమరాపురం, డిసెంబర్ 8:**
శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం లో ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సినీ హీరో సాయికుమార్ , ఎన్.బి.కె.హెల్పింగ్ హాండ్స్ రాష్ట్ర అధ్యక్షులు అనంతపురం జగన్ నందమూరి అభిమాన సంఘం తాలూకా అధ్యక్షులు కోట్ల రంగే గౌడ నందమూరి బాలకృష్ణ అభిమానులు మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హేమావతి హెంజేరు సిద్దేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2తాండవం విజయం సాధించాలని అఖండ 2తాండవం సినిమాలోలో ఉపయోగించిన త్రిశూలంకు ఎన్ బి కే ఫ్యాన్స్. కార్యదర్శి. మంజు తారక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.బి. కే ఫ్యాన్స్ తాలూకా అధ్యక్షులు కోట్ల రంగే గౌడ , ఎన్.బి.కె. ఫ్యాన్స్ సెక్రటరీ మంజు తారక్ బాలయ్య అభిమానులు మురళి బాబు నంజుండ లోకేష్ శివ శరత్ కుమార్ నవీన్ చౌదరి సాయి కుమార్ కర్ణాటక రాష్ట్రం బాలయ్య అభిమానులు పరిటాల వెంకటేష్ రవీంద్ర ప్రవీణ్ మురళి పాల్గొన్నారు.



అఖండ-2 తాండవం విజయవంతం కావాలని త్రిశూలం పట్టిన ఎన్.బి.కె ఫ్యాన్స్ కార్యదర్శి మంజు తారక్. ఎన్ టి. రామారావు ఫ్యాన్స్ కార్యదర్శి, అమరాపురం మండలం కో కన్వీనర్ తారక్ మంజు తారక్‌కు సన్మానం చేస్తున్న



ముస్లీంల శ్మశాన వాటికకు ౨ స్థలం కేటాయించాలని వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## ముస్లింల శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

**పెద్దకడబూరు, డిసెంబర్ 8:**
పెద్దకడబూరు మండల పరిధిలోని మేకడోణ గ్రామంలో ముస్లింల శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం పెద్దకడబూరులోని మండల తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల నాయకులు హుస్సేన్ బాషా మాట్లాడుతూ గ్రామంలో దాదాపు 60 శాతం ముస్లింలు ఉన్నారన్నారు. గతంలో శ్మశాన వాటికకు 1.05 ఎకరాల స్థలం కేటాయించారన్నారు. ఇది ఇప్పటికే శవాల పూడికతో నిండిపోయిందని తెలిపారు. ఇప్పుడు పూడ్చుడానికి స్థలం లేక ముస్లింలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థలం లేకపోవడంతో శవాలను ఇళ్ల మధ్యలో పూడ్చుతున్నారని, దీంతో పిల్లలు, మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. కావున అధికారులు స్పందించి కొత్తగా స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రాజ రియాన్, మహబూబ్, గౌస్ పీరా, సమీర్, మహ్మద్, టిప్పు సుల్తాన్, రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



సజ్జల గుడ్డం గ్రామ ఉప్పరి సంఘం నూతన కమిటీ సభ్యులు

## ఉప్పరి సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కోసిగి, డిసెంబర్ 8 :**
కోసిగి మండలం సజ్జల గుడ్డం గ్రామ ఉప్పరి సంఘం నూతన కమిటీ నాయకులను జిల్లా ఉప్పరి సంఘం నాయకుల సమక్షంలో సోమవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముందుగా ముఖ్య అతిథులుగా హాజరైన ఉప్పరి సంఘం జిల్లా నూతన అధ్యక్షుడు గొనబావి గోపాల్ ను, ప్రధాన కార్యదర్శి వీరేంద్రను శాలువాలతో కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం సజ్జల గుడ్డం గ్రామ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు గా హనుమంతు, ప్రధాన కార్యదర్శి గా నాగరాజు, ట్రెజరర్ గా నెట్టేకంటయ్య, గౌరవ అధ్యక్షులు గా శివనందప్ప మరియు బసవరాజు లను జిల్లా నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఏన్నుకోవడం జరిగింది. అలాగే మహర్షి, శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి విగ్రహం ఏర్పాటు కు కూడా స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి త్వరలోనే విగ్రహం ఏర్పాటుకు తీర్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో ఉప్పరి కులపెద్దలు ఆటో ఆంజనేయులు, హనుమేష్, నాగరాజు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.




రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న అధికారులు

## రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా, విత్తనాలు పంపిణీ

**కోసిగి, డిసెంబర్ 8:**
మండల పరిధిలోని రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా, విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు కోసిగి మండల వ్యవసాయ అధికారి ఎం వరప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రబీ 2025 సీజనుకు సంబంధించి నూరుశాతం సబ్సిడీపై మినుముల విత్తనాలు మరియు నలభై శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు రైతులకు అందించడం జరుగుతుందని , ఒక క్వింటా కే6 వేరుశనగ విత్తనాలు పూర్తి ధర 9 వేల200 రూపాయలు కాగా, 3 వేల 680 రూపాయలు సబ్సిడీ మినహాయించి ఒక క్వింటాకు 5వేల 520 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు., వేరుశనగ విత్తనాలు డిసెంబరు రెండవ వారం వరకు విత్తుకున్నట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు. విబిఎన్ - 8 రకం మినుములు నూరుశాతం సబ్సిడీపై 100 ప్యాకెట్లు కోసిగి మండలానికి కేటాయించడం జరిగిందని ఈ రకం మినుములు వరిమాగానులలో విత్తుకొనుటకు అనువైనవని 80-85 రోజుల పంట కాలం కలిగి ఉండి ఎకరాకు 8-10 క్వింటాళ్ల వరకు దిగుబడి అందిస్తాయని తెలిపారు. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ( 45 కేజీల ఒక బస్తా 266.5 రూపాయలు ) రైతుబరోసా కేంద్రాల ద్వారా యూరియా అందించటం జరుగుతుందని విత్తనాలు, ఎరువులు కావలసినవారు రైతు సేవ కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## ఆదోని జిల్లాగా ప్రకటించాలి
### ఆటోనగర్ ఏర్పాటు చేయాలి.. గద్దా ఫక్రుద్దీన్

**ఆదోని, డిసెంబర్ 8:**
ఆదోని అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని ప్రత్యేకంగా ఆటోనగర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గద్దా ఫక్రుద్దీన్ కోరారు .సోమవారం విజయవాడ మంగళగిరిలో ఆదోని మైనార్టీలతో సీఎం చంద్రబాబును కలిసి ఆటోనగర్ ఏర్పాటు, ఆదోని జిల్లా ఆవశ్యకత గురించి వినతి పత్రం ఇచ్చారు .ఈ సందర్భంగా గద్ద ఫక్రుద్దీన్ మాట్లాడారు ఆదోని పట్టణంలో ముస్లిం మైనార్టీలు అధికంగా మెకానికులుగా జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రత్యేకంగా స్థలం ఏర్పాటు కొరకు ఆటోనగర్ అభివృద్ధి చేయాలని సీఎంకు విన్నవించామన్నారు. ఆటోనగర్ వాసుల అసోసియేషన్ అధ్యక్షుడు బషీర్ అహ్మద్, నాయకులు గౌస్ భాష నిజామి, ఎం హెచ్ పి ఎస్ ఆదోని పట్టణ అధ్యక్షుడు హసేన్ అహ్మద్ , జీలాని భాషలు మాట్లాడారు సమస్యలను సీఎం చంద్రబాబు ఎంతో ఓపికతో విని సానుకూలంగా స్పందించడం ఆనందం గా ఉందన్నారు . ఆదోని జిల్లాగా ఏర్పాటు చేసి ఆదోని ఎమ్మిగనూరు మంత్రాలయం ఆలూరు పత్తికొండ నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయాలని కోరారు . 15 ఏళ్లుగా ఆదోనిలో ఆటోనగర్ లేక వర్క్ షాప్ మోటర్ ఫీల్డ్ వృత్తులు చేసే వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు ఇరుకు రోడ్లు కారణంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు . ఆదోనిలో ఆటోనగర్ ఏర్పాటు చేసి ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్నారు. ఆటో నగర్ ఏర్పాటు చేసి 20 వేల మంది ఆటోనగర్ కార్మికులకు న్యాయం చేయాలన్నారు. ఆదోని పశ్చిమ ప్రాంతంలో ముస్లిం మైనారిటీలు అత్యంత వెనుకబడి ఉన్నారని అందువల్ల ఆదోని నీ జిల్లా చేస్తే వారికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. వైద్యం కోసం కర్నూలుకు వెళ్లాలంటే 120 కిలోమీటర్ల అవుతుందని అందువల్ల చాలామంది ఆసుపత్రికి వెళ్లే లోపే మృత్యువాతం పడుతున్నారని పేర్కొన్నారు. పేదలైన ముస్లింలు కర్నూలుకి వెళ్లి వైద్యం చేసుకోలేక అనేకమంది మృత్యువాత పడుతున్నారని ముఖ్యమంత్రికి వివరించారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందించిన దృశ్యం

# గ్రామ సచివాలయ నిర్మాణానికి భూమిపూజ

**పెద్దకడబూరు, డిసెంబర్ 8 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామంలో గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి సోమవారం పంచాయతీ కార్యదర్శి మహేష్, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉరుకుంద ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు నర్సిరెడ్డి, నాగరాజు భూమిపూజ నిర్వహించారు. అంతకు ముందు గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉరుకుంద గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి సంబంధించి మార్కింగ్ వేశారు. అనంతరం గ్రామ టీడీపీ నాయకులు నర్సిరెడ్డి, నాగరాజు, కేశవ, శ్రీరాములు, హనుమంతు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ ఇక్కడి గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 32 లక్షల నిధులు విడుదల చేసిందన్నారు. త్వరలో గ్రామ సచివాలయ భవన నిర్మాణపు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.



గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం






గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం. గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి మార్కింగ్ ఇస్తున్న దృశ్యం

# శ్రీ అయ్యప్ప స్వామి 36వ గ్రామోత్సవం

**యాడికి, డిసెంబర్ 8 :**
యాడికి మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి 36వ గ్రామోత్సవం సోమవారం ప్రత్యేక పూజలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ ఆరుద్ర నక్షత్రంలో కాశీ విశ్వేశ్వర స్వామి కి రుద్రాభిషేకము పంచామృతాభిషేకము మహాభిషేకము అయ్యప్ప స్వామికి విశేష అభిషేక కార్యక్రమాలు అనంతరం పంచ హారతులు మహా మంగళహారతి మధ్యాహ్నం భక్తులకు. మాలాదారులకు బిక్ష అన్నదాన ఎంపీపీ బొంబాయి ఉమాదేవి రమేష్ నాయుడు దాంపత్తులు నిర్వహించారు. సాయంకాలం కన్య స్వాముల పూజ స్వాముల పేట తుళ్ళి



గ్రామోత్సవం ముందు 108 దీపాలతో చిన్నారులు



ప్రత్యేక వ్రతంలో స్వామివారి ఊరేగింపు

నాట్యాలతో మొదలైన కార్యక్రమాలు స్వామివారి రథోత్సవము 108 దీపాలతో చిన్నారులతో రథం వెంట శోభాయాత్ర నిర్వహించారు అయ్యప్ప మహిషాసుర మర్దని దుర్గా శక్తి భద్రకాళి వేషధారణలో నృత్య ప్రదేశములు యాడికి బుగ్గ రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయ వద్దనుండి ఈ ఊరేగింపు ప్రారంభమై పాత పోలీస్ స్టేషన్ సర్కిల్. లాలాల వీధి. వైశ్య వీధి. మెయిన్ బజార్. పురవీధుల్లో తిరుగుతూ ఓం స్వామియే శరణమయ్యప్ప స్వామి దిదకతోంతో అయ్యప్ప దింధకతోంతో అంటూ నినాదాలతో ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ వారు అయ్యప్ప భక్తులచే ఈ కార్యక్రమం అంతా విజయవంతం చేయడం జరుగుచున్నది.





గ్రామోత్సవంలో కళాకారుల వేషధారణలు. అయ్యప్ప సాముల భక్తి గీతాలాపన

# తంబాలహట్టి ముద్దుబిడ్డ దీపికను ఘన సన్మానం

**అమరాపురం, డిసెంబర్ 8:**
అంధుల మహిళా క్రికెట్‌లో టోర్నీ గెలిచి భారత్ కీర్తిని నలుదిశలా చాటిన దేశ ముద్దుబిడ్డ దీపికను ఘనంగా సన్మానించారు. మడకశిర పట్టణంలో భారీ ర్యాలీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బహిరంగ సభ నిర్వహించిన నేతలు ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవితమ్మ , సినీ హీరో సాయికుమార్ , జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి , బ్లైండ్ క్రికెట్ సంస్థ కోచ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమారి దీపిక భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేశారన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని, శ్రీ సత్య సాయి జిల్లాని, మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం తంబాలహట్టి గ్రామాన్ని ప్రపంచర విధంగా సత్తా చాటారన్నారు. అంధుల టి-20 వరల్డ్ కపు గెలవడంలో తన ప్రతిభను కనబరిచి ప్రపంచవ్యాప్తంగా మడకశిర పేరును మారుమోగే విధంగా గుర్తింపు తెచ్చిన దీపికని విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మీరు ఒక్కొక్క దీపికలా మారి మడకశిర ప్రాంతానికి పేరు తీసుకురావాలన్నారు. దీపికకి పుట్టపర్తి జిల్లా కేంద్రంలో 10 సెంట్ల ఇంటి స్థలం, మంత్రి సవితమ్మ తన నెల జీతం రెండు లక్షల 16 వేలు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తన సొంత నిధులు 2 లక్షలు మడకశిర యాదవ సంఘం 2 లక్షలు, ఐదు మండల సింగిల్ విండో అధ్యక్షులు లక్ష, కార్పొరేషన్ చైర్మన్ 50 వేలు జడ్పిటిసి 10 వేలు బహుమతిగా అందించారు.



దీపికకు ఘన సన్మానం చేస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, అమరాపురం మండల కన్వీనర్ దేవగనపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ డైరెక్టర్ దాదా పీర్, మండల డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, అధ్యక్షుడు హనుమంతు, వలస పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు, హేమావతి పంచాయితీ మాజీ సర్పంచ్ కుమారస్వామి, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ కరేగౌడ్, విరూప మంజునాథ్, మద్దనకుంట రఘు, రవికుమార్,,అన్ని మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు, అన్ని అనుబంధ కమిటీ నాయకులు కూటమి నాయకులు క్రీడ అభిమానులు ప్రభుత్వ ప్రైవేటు కళాశాల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



సినీనటుడు సాయికుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం





భారీ ఊరేగింపు నిర్వహించిన దృశ్యం





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. దీపికను చూడడానికి తరలివచ్చిన విద్యార్థులు



రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన మహిళ

## రోడ్డు ప్రమాదంలో మహిళలకు గాయాలు

**కోసిగి, డిసెంబర్ 8:**
కోసిగి మండలం వందగల్లు గ్రామ శివార్లలో సోమవారం నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో కౌతాళం మండలం కరిణి గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలకు తీవ్రగాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.కౌతాళం మండలం కరణి గ్రామానికి చెందిన యల్లమ్మ, సుశీలమ్మ లు ఆటో ఎక్కి కోసిగి కి వస్తుండగా మండల పరిధిలోని వందగల్లు గ్రామ శివార్లలో ఎదురుగా వస్తున్న టెంపు ఢీ కొనడంతో ఇద్దరికి గాయాలు అయ్యాయి ఇందులో యల్లమ్మకు చెయ్యి విరిగిపోగా, సుశీలమ్మ కు గాయాలు అయ్యాయి .వెంటనే వారిని కోసిగి ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించి ఆదోని ఆసుపత్రికి తరలించారు.



నారా చంద్రబాబునాయుడుకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ బీటీ నాయుడు

## ఆదోనిని జిల్లా చేయండి
### సీఎంకు ఎమ్మెల్సీ బిటి నివేదిక

**ఆదోని నవంబర్ 8:**
ఆదోనిని జిల్లా చేసి పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ బీటీ నాయుడు సమగ్రమైన నివేదికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందించారు.. సోమవారం రోజు అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును బీటి నాయుడు కలిసి ఆదోని నీ జిల్లా చేయడానికి ఉన్న అనుకూల పరిస్థితులు, భౌగోళిక అంశాలు, వెనుకబాటు మొదలుకు అంశాలతో సమగ్ర నివేదిక అందించినట్లు బిటి నాయుడు పేర్కొన్నారు.



సంతకాల ప్రతులు అందిస్తున్న వైకాపా నేతలు

## 8 వేల సంతకాల కరపత్రాలు అందజేత
### వైసిపి కన్వీనర్ విశాఖపట్నం రెడ్డి ..

**తనకల్లు, డిసెంబర్ 8:**
మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా తనకల్లు మండలంలో మండల కన్వీనర్ మబ్బు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పంచాయతీలలో సేకరించిన 8వేల సంతకాల పత్రాలను పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తనకల్లు మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు దేశాయ్ సంజీవ రెడ్డి, స్టేట్ పంచాయితీ వింగ్ సెక్రటరీ పోరెడ్డి చంద్రశేఖర్ రెడి, మాధవరెడ్డి, ఎంపిటిసి హిమదర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, నరేంద్ర, ఇందుకూరు విశ్వనాథ్ రెడ్డి, సూర్యనారాయణ, ప్రకాష్, హరినాథ్ రెడ్డి, హరినాథ్ పంచాయతీ సభ్యులకు మక్బుల్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ముగిసిన శ్రీ మారెమ్మ దేవి ఉత్సవాలు

**అమరాపురం, డిసెంబర్ 8:**
కర్ణాటక రాష్ట్రం పావుగడ నియోజకవర్గం నిడుగల్లు పుణ్యక్షేత్రంలో శ్రీ మారెమ్మ దేవి ఉత్సవాలు సోమవారం ముగిశాయి. గత మూడు రోజుల నుండి దక్షిణ గొల్ల హట్టి ,ఉత్తర గొల్ల హట్టి ప్రాంతంలో గల యాదవ కులస్తులు ప్రతి ఇంటిలో శ్రీ మారెమ్మ దేవికి పూజలు, అభిషేకం, వడ బియ్యం అందజేశారు. బాగ్లోర్ చిక్కన్న ఇంటిలో శ్రీ మారెమ్మ దేవికి పూజలు నిర్వహించారు. శ్రీ మారెమ్మ దేవి ఊరేగింపుగా బుధవారం జడ్పిటిసి నరసింహామూర్తి, కుమారులు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కే శివ కుమార్ యాదవ్ , , సురేష్ యాదవ్ కుటుంబ సభ్యులు ఇంటిలో శ్రీ మారెమ్మ దేవికి అభిషేకం, కుంకుమార్చన పంచామృత అభిషేకం వివిధ రకాల పూజలు అర్చకులు దేవరాజ్ స్వామి, నరేష్ స్వామి, కాటప్ప స్వామి చేశారు. మాజీ జెడ్పిటిసి నరసింహా మూర్తి కుటుంబ సభ్యులు శ్రీ మారెమ్మ దేవికి వడ బియ్యం అందజేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తాదులందరికి అన్నదానం అందజేశారు. అమరాపురం నుండి నిడుగల్లు పుణ్యక్షేత్రమైన శ్రీ మారమ్మ దేవి ఆలయానికి అమ్మవారు చేరుకున్నారు.





నూతనంగా ఎన్నికైన రెడ్డి సంఘం సభ్యులు

## అఖిల భారత రెడ్డి సంఘంలో పలు నియామకాలు

**ఏబిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులుగా మంచాల రాజశేఖర్ రెడ్డి**

**దువ్వూరు, నవంబర్ 8 :**
అఖిల భారత రెడ్డి సంఘం వైయస్సార్ జిల్లా ఉపాధ్యక్షులుగా వేమా నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శిగా జక్కు చంద్రశేఖర్ రెడ్డిని నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో పదవులు నియామకం జరిగినట్లు తెలిపారు. వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్పూర్తిగా ఆశిస్తున్నామన్నారు. రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నామని తెలిపారు.

## శ్రీ రామాలయానికి ప్రభుత్వ నిధుల మంజూరు

**మండల తెలుగుదేశం అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జున రెడ్డి**

**అట్లూరు, డిసెంబర్ 8:**
అట్లూరు మండలం కొండూరు గ్రామపరిధి మహమ్మద్ దాయపల్లి గ్రామంలో నిర్మించబోయే శ్రీ రామాలయానికి ప్రభుత్వం 34 లక్షలు నిధులు మంజూరు చేసిందని అలాగే చౌట్లపల్లి గ్రామంలో నిర్మించబోయే శ్రీరామాలయానికి 34 లక్షలు నిధులు రెండు దేవాలయాల నిర్మాణాల కొరకుమొత్తం 68 లక్షలు విధులు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జున రెడ్డి తెలిపారు. నిధులు మంజూరుకు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ఇంచార్జ్ యువ నాయకుడు రితిష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కృషి చేశారని మల్లికార్జున రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజల తరపున ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. టెండర్ ప్రక్రియ ప్రారంభమై, త్వరలో నిర్మాణ పనులు మొదలవుతాయని చెప్పారు. గ్రామ పెద్దలు, దేవదాయశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.





సీఎం సహాయనిధి చెక్కు అందిస్తున్న నేతలు

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**రామకుప్పం, డిసెంబర్ 8:**
మండల శివార్లలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన శాంతమ్మ కు టిడిపి నేతలు సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో 50,940 వేల రూపాయలు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, కడ సభ్యుడు రఘు, బాలు, నాగరాజు పాల్గొన్నారు.

## శీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి హ్యాండ్లూమ్ కో ఆపరేషన్ సెల్ఫ్ సొసైటీ లిమిటెడ్‌ను గుర్తించండి

**యాడికి, డిసెంబర్ 8 :**
శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి హ్యాండ్లూమ్ కో ఆపరేషన్ సెల్ఫ్ సొసైటీ లిమిటెడ్‌ను ప్రభుత్వం గుర్తించాలని చేనేత కార్మికులు కోరారు. ఈ మేరకు సోమవారం తహసిల్దార్ ప్రతాపరెడ్డి కి చేనేత సొసైటీ సభ్యులు వినత పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి హ్యాండ్లూమ్ కో ఆపరేషన్ సెల్ఫ్ సొసైటీ లిమిటెడ్ ద్వారా అసంఘటిత చేనేత వృత్తి కార్మికులకు ఉత్పత్తి చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు, సమస్యలను పరిష్కరించుకుంటూ వారే శ్రమ తగ్గట్లుగా ప్రభుత్వం నుంచి పథకాలను లద్ది పొందేటకు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా చేనేత అధికారులు ఆదేశం మేరకు ప్రతి సభ్యుడు రూ.1050 వంతున 50 మంది సభ్యుల నుంచి రూ.52,500 ఏడిసిసి బ్యాంకులో డిపాజిట్ చేశామన్నారు. చేనేత జిల్లా అధికారుల నేటికీ సమస్యను పరిష్కరించలేదన్నారు. కార్యక్రమంలో చీఫ్ ప్రమోటర్ పొట్టే గంగాధర్, సభ్యులు గన్నే విశ్వనాథ్. చౌడప్ప రామాంజనేయులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నాళ్లీ ఎదురుచూపులు!

## సబ్సిడీ రుణాల పథకం అటకెక్కనుందా.. రుణాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత..



**అట్లూరు, డిసెంబర్ 8:**
నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొందేందుకు వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేస్తామని కూటమి ప్రభుత్వం చెప్పుకొచ్చింది. దీనిలో భాగంగా బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ తదితర కార్పొరేషన్ల పేరిట దరఖాస్తులను ఆహ్వానించి పట్టణాలలో మున్సిపాలిటీలకు, గ్రామా లలో అయితే మండల పరిషత్ కార్యాలయాలకు ఆన్లైన్ చేసిన తర్వాత అందచేయాలని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేర నిరుద్యోగ యువత ఎంతో ఆశలు పెంచుకొని దరఖాస్తులు ఆన్లైన్ చేసి మున్సి పాలిటీలకు, మండల పరిషత్ కార్యాలయాలకు అందజేశారు. దీనికి గాను మార్చి 25వ తేదీని చివరి తేదీన ప్రకటించారు. గడువులోపల దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను అందజేశారు. అనంతరం మున్సిపాలిటీలలో కమిషనర్లు, గ్రామా నికి సంబంధించి మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీడీవోలు దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం ఈ దరఖాస్తులను సంబంధిత బ్యాంకులకు పంపించారు. ఎక్కడ వరకు బాగానే ఉంది ఆ తర్వాత దరఖాస్తుదారులు తాము ఎంచుకున్న బ్యాంకులకు దరఖాస్తుల వెళ్లడంతో బ్యాంకులు చుట్టూ ప్రదక్షణ చేస్తూ వచ్చారు. అయితే ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడంతో బ్యాంకులు ఇవ్వడానికి రుణాలు ఇవ్వడాన్ని పెండింగ్లో పెట్టింది. ఆ తర్వాత ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ వర్గాల నుంచి దరఖాస్తులను ఆహ్వానించి వాటిని స్వీకరించారు. ఎలా మొత్తం అన్ని కార్పొరేషన్ నుంచి దరఖాస్తులు స్థానిక సంస్థల ద్వారా బ్యాంకులకు చేరాయి. గాని రుణాల మంజూరుకు నోచుకోక బ్యాంకుల వద్ద దరఖాస్తులు ఉండిపోయాయి.

ఈ నేపథ్యంలో కార్పొరేషన్ల అధికారులను ఆరా తీస్తే సబ్సిడీ విష యంలో కార్పొరేషన్ల విషయంలో కొంతమేర తేడా ఉండడంతో రుణాల ప్రక్రియను ప్రభుత్వం నిలిపి వేసిందని, త్వరలోనే ప్రభుత్వ నుంచి అనుమతి వస్తుందని చెబుతున్నట్లు సమాచారం. ఎంతో చేస్తుందని ఊహించి.. వైకాపా ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మరల మనకి మంచి రోజులు వచ్చాయని నీరు ద్యోగ యువత చాలామంది భావించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రుణాలకు బదులు కులాల పేరిట సంవత్సరానికి 15000 చొప్పున లబ్దిదారులకు ఖాతాలో వేస్తూ వచ్చారు. అయితే ప్రభుత్వంప్రభుత్వం వచ్చిన తర్వాత 50 శాతం సబ్సిడీతో బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తామని, ఈ సొమ్ముతో చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకుని నిరుద్యోగ యువత ఉపాధి పొందుతుందని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆర్భాటం ఘణం.. ఆచరణ శూన్యం అన్నట్లుగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని నిరుద్యోగ యువత దుమ్మెత్తి పోస్తోంది. అదేవిధంగా సబ్సిడీ రుణాల కోసం వ్యక్తిగత వయస్సు 60 సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్ణయించడంతో పేద మధ్యతరగతి వర్గాల ప్రజలు కూడా ఈ రుణాలపై ఆశలు పెంచుకుని దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం, అధికారులు ప్రకటించిన లక్ష్యాలకు పదింతలకు పైగా దరఖాస్తులు వచ్చి పడ్డాయి. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారుల ఆశలపై కూటమి ప్రభుత్వం నీళు చల్లినట్లు అయింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సబ్సిడీ రుణాల విషయమై త్వరితగతిని నిర్ణ యం తీసుకుంటే తమ ఉపాధి అవకాశాలు మెరు గుపడతాయని రుణాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏ వి.రమణ..**



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

**దువ్వూరు, నవంబర్ 8 :**
ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏ వి.రమణ కోరారు. ఈ మేరకు దువ్వూరు తహసిల్దార్ సంజీవరెడ్డిని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ సంవత్సరం ఖరీఫ్ కాలంలో కడప జిల్లాలో కురిసిన అధిక వర్షాలను తట్టుకొని ఉల్లి పంటను పండించిన రైతుకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఉల్లి రైతుకు ప్రతి హెక్టార్కు 50 వేల రూపాయలు సహాయం అందిస్తామని ప్రకటించి రెండు నెలలు పూర్తి అవుతున్న ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రైతు ఇవ్వకపోవడం చాలా దారుణమని ఇచ్చిన హామీని అమలు చేసి రైతును ఆదుకోవాలని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏ వి.రమణ, మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి మాడిశెట్టి సహదేవుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కడప జిల్లాలో ఉల్లి రైతులు ఎదుర్కొంటున్న సమస్యను వినతి పత్రం ద్వారా తెలియజేసి ఉల్లి రైతుకి ఇచ్చిన హామీని అమలు చేసి ఉల్లి రైతుకి ఇచ్చిన హామీని అమలు చేసి రైతును ఆదుకోవాలని, సమస్య పరిష్కారం అయ్యేవరకు రైతు సేవా సమితి రైతులు, ప్రజా సంఘాలతో కలిసి దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని అందులో భాగంగా ఈనెల 15వ తేదీన రైతు సేవాసమితి ఆధ్వర్యంలో కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరుగుతున్నందున దువ్వూరు మండల ఉల్లిరైతులు, రైతు శ్రేయోభిలాషులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రమణ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి దువ్వూరు మండల నాయకులు అర్ధాకుల కృష్ణయ్య, కటారు రాఘవేంద్ర, అర్థాకుల పట్టాభి రామయ్య, కడియం సీతారాముడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విఘ్నేశ్వరాలయంలో ఘనంగా సంకష్ట చతుర్థి వేడుకలు

**స్వామివారికి ప్రత్యేక అభిషేకం.. పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు..**



ప్రత్యేక అలంకరణలు శ్రీ విఘ్నేశ్వర స్వామి సంకష్ట చతుర్థి పూజల్లో పాల్గొన్న భక్తులు

**బెళుగుప్ప, డిసెంబర్ 8 :**
బెళుగుప్ప శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ప్రతి నెలలో వచ్చే సంకష్ట చతుర్థిని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే సోమవారం సంకష్ట చతుర్థి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. సంకష్ట చతుర్థి ని పురస్కరించుకొని సోమవారం ఉదయమే శ్రీ విఘ్నేశ్వర స్వామి మూలవిరాట్ కు ఆలయ ప్రధాన అర్చకులు రాంబాబు స్వామి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి పంచామృతాభిషేకం, వివిధ రకాల పూలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. "ఓం గం గణపతయే నమః" అంటూ భక్తులు నామస్మరణంతో స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి పూజలు అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. పల్లకి సేవలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు.



సంకష్ట చతుర్థి పూజల్లో పాల్గొన్న భక్తులు.

# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం పరిశీలన

**యాడికి, డిసెంబర్ 8 :**
యాడికిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అధికారులు సోమవారం స్థలం పరిశీలించారు. యాడికి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టించడానికి స్థలం కేటాయించాలని మ్మార్పీఎస్ నాయకులు సోమవారం తహసిల్దార్ ప్రతాపరెడ్డి, ఎంపీడీవో వీర రాజును కలిసి కోరారు. యాడికి ప్రజలకు అందరికీ కనిపించాలా మంచి సెంటర్లో స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అయితే నెలల నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం చూపించాలని తహసీల్దార్ కార్యాలయంలో వినపత్రాలు ఇచ్చారు. అయితే సోమవారం ఎలాగైనా చూపించాలని సాయంత్రం వరకు తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు పడిగాపులు కాశారు. సాయంత్రం 6 గంటలకు ఎమ్మార్పీఎస్ నాయకులు బస్టాండ్‌లోని కమలపాడు ఆటో సెంటర్ సమీపంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి. ఆర్ ఐ కిష్టప్ప. వీఆర్వో దామోదర్ నాయుడుతో వెళ్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని చూపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పందు శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాలు. అధికార ప్రతినిధి చిరంజీవి. గౌరవ అధ్యక్షులుశ్రీనివాసులు. ప్రధాన కార్యదర్శి జానకి రాముడు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంపీ పుల్లయ్య, నరసింహులు, సూర్యుడు, వెంకటరాముడు, రామాంజనేయులు, నాగార్జున, సుబ్బరాయుడు, అన్ని గ్రామాల ఎస్సీలు పాల్గొన్నారు.



తహసిల్దార్ ప్రతాపరెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



కార్యాలం వద్ద వేచిఉన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధికారులు

## అర్జీదారునికి సరైన సమాధానం అందించాలి

**తహసీల్దార్ వై. సంజీవరెడ్డి.. ఎంపీడీఓ జె. సుబ్బారెడ్డి..**

**దువ్వూరు,నవంబర్ 8 :**
సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, వివిధ శాఖల మండల అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి, సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీ నారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సౌజన్య, కళావతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, తదితరులు పాల్గొన్నారు



వినతులు స్వీకరిస్తున్న ఇంచార్జ్ తహసీల్దార్ శిరీష

## రెవెన్యూ సమస్యలు సత్వర పరిష్కారం

**ఇంచార్జ్ తహసీల్దార్ శిరీష..**

**అట్లూరు, డిసెంబర్ 8:**
మండలంలో రెవెన్యూ సమస్యల పై వివిధ రెవెన్యూ గ్రామాల పరిధిలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక అట్లూరు తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులతో ఇంచార్జ్ తాసిల్దార్ శిరీష మాట్లాడారు. రెవెన్యూ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఇంచార్జ్ తాసిల్దార్ శిరీష ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విలియం రాజు, వీఆర్వోలు గంగమ్మ, వెంకటసుబ్బమ్మ, నాని, సుబ్బన్న, దొరబాబు, సర్వేర్ శ్రీనివాసులు, నరేష్ బండయ్య తదితరులు పాల్గొన్నారు.



భాగ్యలక్ష్మి భౌతిక నివాళులర్పిస్తున్న నేతలు

## ఎస్ఎంసి చైర్మన్ భాగ్యలక్ష్మి మృతికి ఘన నివాళి

**రామకుప్పం, డిసెంబర్ 8:**
మండలంలోని ఉన్సిగానిపల్లి గ్రామానికి చెందిన కే వి బి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ భాగ్యలక్ష్మి మృతికి రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాగ్యలక్ష్మి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం అత్యంత బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కోరారు. టిడిపి పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు గోపీనాథ్, నారాయణ చారి, యూనిట్ ఇన్చార్జ్ రామ్మూర్తి, మాజీ సర్పంచులు శ్రీనివాసులు రెడ్డి, జయశంకర్, నేతలు మనేష్ ,బీరప్ప, కేశవులు, గోపి, మంజునాథ చారి, శీనప్ప తదితరులు పాల్గొన్నారు.

## మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్లకు ఘన సన్మానం

**రామకుప్పం, డిసెంబర్ 8:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా ఎన్నికైన చెక్కునత్తం మణి, వినోద్ లను కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. సోమవారం రాష్ట్ర రాజధాని అమరావతి బీసీ భవన్ లో జరిగిన రాష్ట్ర మొదలియా కార్పొరేషన్ పాలకమండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గ నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన సభ్యులను పూలమాలలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్.వెంకటరమణ, మాజీ వైస్ ఎంపీపీ చిన్నికృష్ణ, కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మాజీ ఎంపీటీసీ అల్లి శ్రీను,శాంతిపురం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మంజునాథ్ గౌడ్, తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ ,ఐటీడీపి మండల అధ్యక్షుడు భాస్కర్, మాజీ యూత్ అధ్యక్షుడు సుబ్బు, సికే శరత్ తదితరులు పాల్గొన్నారు.



మొదలియార్ కార్పొరేషన్ సభ్యులను సన్మానిస్తున్న టిడిపి నేతలు


జిల్లా గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న యలగలవంక గ్రామస్తులు

## యలగలవంక గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయండి

*జిల్లా గ్రీవెన్స్ లో కలెక్టర్‌కు వినతి పత్రం..*

**బెళుగుప్ప, డిసెంబర్ 8:**
బెళుగుప్ప మండలంలోని యలగలవంక గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యలగలవంక గ్రామస్తులు మాట్లాడుతూ యలగలవంక గ్రామం ప్రస్తుతం 5 కిలోమీటర్ల దూరంలో గల నరసాపురం పంచాయతీలో ఉందని దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ప్రస్తుతం గ్రామంలో 1670 మంది జనాభా, 1369 మంది ఓటర్లు ఉండగా ఎన్నికలవేళ రెండు 206,207 పోలింగ్ బూతులు కూడా ఉన్నాయన్నారు. గ్రామానికి నాలుగు రస్తాలు ఉన్నా కూడా, ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాల క్రితం యలగలవంక తాండా ను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. పంచాయతీ ఏర్పాటుకు అవసరమైన భౌగోళిక అంశాలు ఉన్నాయని జిల్లా అధికారులు తమ గ్రామాన్ని పరిశీలించి ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ జిల్లా గ్రీవెన్స్ లో వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు.


మాట్లాడుతున్న యలగలవంక గ్రామస్తులు

## విత్తన ముసాయిదా బిల్లు రద్దు చేయాలి

*సిపిఐ రైతు సంఘం నాయకులు...*

**యాడికి, డిసెంబర్ 8 :**
విత్తన ముసాయిదా బిల్లును ఉపసంహరిచాలని కోరుతూ రైతుసంఘం అధ్వర్యంలో పెద్దవడుగూరు మండలకేంద్రం లోని గాంధీ విగ్రహం వద్ద సోమవారం బిల్లుల ప్రతులను దగ్ధం చేశారు. ఈసందర్బంగా రైతు సంఘము సీనీయర్ నాయకులు వైసూర్యనారాయణరెడ్డి, జిల్లాఉపాధ్యక్షులు వి.వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ విత్తన ముసాయిదా చట్టం వల్ల రైతులు పూర్తిగా నష్టపోతున్నారన్నారు. నకీలీ విత్తనాల వల్ల ,ప్రతి సంవత్సరం నష్టపోతున్నారన్నారు. విత్తన ముసాయిదా బిల్లు అమలుచేస్తే కార్పోరేట్ రంగానికి కేంద్రం ఊడిగం చేసినట్లే నన్నారు. నకిలీ విత్తనాల వల్ల నష్టపోతేనష్టపరిహరంఇచ్చిన దాఖాలలే లేవ్వారు. తక్షణమే విత్తన సాయిదా బిల్లులు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే అన్ని రైతు సంఘాలను కలుపుకుని పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు,నారాయణ, ఆదినారాయణ, నాగేంద్ర, రంగనాయకులు, సుధాకర్ గౌడ్ ,నారాయణస్వామి, కిరణ్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న సిపిఐ రైతు సంఘం నాయకులు

## బెళుగుప్పలో కమ్మేసిన పొగ మంచు

*పెరిగిన చలి తీవ్రత..*

**బెళుగుప్ప, డిసెంబర్ 8:**
బెళుగుప్పలో సోమవారం ఉదయమే భారీగా పొగమంచు కమ్మేసింది. సోమవారం ఉదయం 7 గంటలైనా పొగ మంచు కమ్మేయడంతో ప్రధాన రహదారుల్లో ఎదురుగా వస్తున్న వాహనాలు కూడా కనిపించకుండా ఏర్పడింది. రోజురోజుకు చలి తీవ్రత కూడా ఎక్కువవుతుంది. ముఖ్యంగా ప్రతిరోజు మార్నింగ్ వాక్ కు వెళ్లే వారు చలి తీవ్రత, కమ్మేస్తున్న పొగ మంచుతో వెళ్లలేని పరిస్థితి నెలకొంది.


బెళుగుప్పలో సోమవారం ఉదయం కమ్మేసిన పొగమంచు

## అమ్మవారిని పూజించే సంప్రదాయమే వాసవి మాలధారణ

*అమ్మవారిని కీర్తించిన వాసవి మాలధారణ భక్తులు..*

**పామిడి, డిసెంబర్ 8:**
శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్దలతో పూజించే ఒక ప్రత్యేక సాంప్రదాయమే వాసవి మాలధారణ ముఖ్యఉద్దేశ్యం అని వాసవి మాలధారణ ధరించిన ఆర్యవైశ్య కులస్థులు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయం నందు సోమవారం రాత్రి అమ్మవారిని కీర్తిస్తూ వాసవి మాలధారణ ధరించిన ఆర్యవైశ్య కులస్థులు ఆలపించిన గేయాలు పలువురిని ఆకట్టుకున్నాయి. వాసవి మాలధారణ అంటే ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఆర్యవైశ్య వర్గాల వారు తమ కులదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి భక్తితో ధరించే మాల అన్నారు. అమ్మవారి అనుగ్రహం పొందడం, భక్తిని చాటుకోవడం, ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవడం కోసం నవరాత్రులు, ప్రత్యేక దినాలు, అమ్మవారికి అంకితం చేసే రోజులలో ప్రధానంగా ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన వారు వాసవి మాలధారణ దరించటం జరుగుతుందన్నారు. ఆర్యవైశ్య కులదైవమైన వాసవి అమ్మవారి మాల ధరించడం సమసమాజ ఐక్యతకు సంకేతం అంటూ పూర్వం నుంచి ఉన్నటువంటి ఆచారానికి తిరిగి పూర్వవైభవాన్ని తీసుకురావటం మా అదృష్టంగా భావిస్తున్నామని వాసవి మాలధారణ ధరించిన ఆర్యవైశ్య కులస్థులు వెల్లడించారు.


అమ్మవారిని కీర్తిస్తున్న వాసవి మాలధారణ ధరించిన ఆర్యవైశ్య కులస్థులు

# బాలికలు విద్యారంగంలో రాణించాలి

### బాల్య వివాహాలు వద్దు చదివే ముద్దు. ఏ ఎస్ ఐ విజయ్ గౌరీ..

**యాడికి, డిసెంబర్ 8 :**
బాలికలు విద్యారంగంలో రాణించాలని, బాల్య వివాహాలు వద్దు చదివే ముద్దు అని ఏఎస్ఐ విజయ్ గౌరీ అన్నారు. యాడికి మండలం రాయలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ విజయ్ గౌరీ మాట్లాడుతూ బాలికలు విద్యారంగంలో రాణిస్తూ పురుషులతో సమానంగా ఎదగాలన్నారు. బాలికలు విద్యలో రానిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఇదేక్రమంలో వారికి సామాజిక ఆరోగ్య వ్యక్తిగత అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహలు చట్ట విరుద్ధమని అందువల్ల బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉపన్నమైనప్పుడు బాలికలు ఫిర్యాదుల బాక్సులో సమస్య తీవ్రతను వివరిస్తూ లిఖితపూర్వకంగా అందులో


కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు


బాల్య వివాహాలపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ విజయ్ గౌరీ

పొందుపరచాలని, 18 సంవత్సరాలు పూర్తయ్యేవరకు వివాహం చేసుకోకూడదంటూ ఎలాంటి ముప్పు వాటిల్లినా హక్కులకు భంగం కలిగినా వెంటనే హెల్ప్ లైన్ నెంబర్లను(1098.181.100) సంప్రదించాలని తెలిపారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ఈక్రమంలో బాలికలు పౌష్ఠికాహారాన్ని తీసుకోవటం ద్వార ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని తెలియజేశారు. ప్రస్తుత వాతావరణ మార్పుల నేపద్యంలో సీజనల్ వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని ఈనేపద్యంలో ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. అలాగే మిషన్ శక్తి అనేది భారత ప్రభుత్వం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తున్న నది అన్నారు. విద్యార్థినిలు బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమము నందు ఏఎస్ఐ విజయ్ గౌరీ. మహిళ పోలీసులు శ్రావణి. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు. ఉపాద్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### రబీలో రైతులకు సబ్సిడీ వేరుశెనగ విత్తనాల పంపిణీ.. టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున..

**బెళుగుప్ప డిసెంబర్ 8:**
రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో ఏవో పృథ్వీసాగర్ ఆధ్వర్యంలో రైతులకు రబీ సీజన్ లో సబ్సిడీ ద్వారా వేరుసెనగ విత్తన పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందన్నారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ ద్వారా రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు,అలాగే తోటలకు అవసరమైన సబ్సిడీ


రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న నాయకులు


రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, ఏవో పృథ్వీ సాగర్, విశ్రాంత ఉపాధ్యాయులు ఈశ్వరప్ప

ద్వారా డ్రిప్ పరికరాలను ప్రభుత్వము అందిస్తుందన్నారు. వాటితోపాటు ఎరువులు, మందులు, విత్తనాలను రైతులకు సంక్షేమ పథకాల ద్వారా అందిస్తున్నారన్నారు. ఏవో పృథ్వీ సాగర్ మాట్లాడుతూ మండలానికి 300 క్వింటాళ్లను ప్రభుత్వము కేటాయించిందని, అవసరమైన రైతులు వారి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా నమోదు చేసుకుని సబ్సిడీ విత్తనాలను పొందవచ్చునన్నారు. కే 6 రకానికి చెందిన క్వింటాల్ వేరుశనగ విత్తనాలు 9200 రూపాయలు ఉండగా అందులో సబ్సిడీ 40 శాతం 3680 రూపాయలు పోగా, 5520 రూపాయలు చెల్లించి విత్తనాలను రైతులు తీసుకోవచ్చునన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఎంపీటీసీ కంచిరాముడు, ఏవో పృథ్వీ సాగర్, నాయకులు విశ్రాంతి ఉపాధ్యాయులు ఈశ్వరప్ప,సిరిపురం నాగరాజు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# బెళుగుప్ప డిప్యూటీ ఎంపీడీవోగా ఏకాంబరేశ్వరయ్య

**బెళుగుప్ప డిసెంబర్ 8:**
బెళుగుప్ప డిప్యూటీ ఎంపీడీవోగా ఏకాంబరేశ్వరయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం ఇటీవల ప్రత్యేకంగా గ్రామ సచివాలయాల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో లను నియమించింది. అందులో భాగంగా బెళుగుప్ప జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో గా ఏకాంబరేశ్వరయ్య సోమవారం బాధ్యతలు చేపట్టడంతో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీపీ పెద్దన్న,టిడిపి జిల్లా కార్యదర్శి


డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ పెద్దన్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సచివాలయ సిబ్బంది


డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఏకాంబరేశ్వరయ్య

మల్లికార్జున, ఏవో కృష్ణా నాయక్, ఇన్చార్జ్ ఈవోఆర్డి గోపాల్, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పూలమాలలు వేసి సాదరంగా ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఏకాంబరేశ్వరయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, గ్రామాల్లో ఏమైనా ప్రజా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారంతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు..

# పంచాయతీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి

### తహసీల్దార్ బాలాజీరాజుకు వినతి పత్రం..

**పెద్దపప్పూరు, డిసెంబర్ 8:**
పంచాయతీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు పెద్దిరాజు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ బాలాజీరాజుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాలు, జిల్లా ఇంచార్జి చిన్న సుబ్బారావు మాదిగ సూచనలు, ఎంఆర్పిఎస్, జిల్లా అధ్యక్షులు హరి గోపాల్, జిల్లా ఎంఎస్పి వర్కింగ్ ప్రెసిడెంట్ టీ.ఆదినారాయణ మాదిగ సలహాలతో ఎంఆర్పిఎస్ పెద్దపప్పురు మండల అధ్యక్షులు చర్మలా పెద్దిరాజు ఆధ్వర్యంలో ప్రతి పంచాయతీలో ఉన్న సమస్యలపై వీఆర్ఓ, ఎంపిడిఓకు వినతి పత్రం అందించామన్నారు. ప్రతి పంచాయతీలో ఉన్న హాస్పిటల్‌కు ఎంబిబిఎస్ డాక్టర్, వైద్య సిబ్బందిని, అదేవిదంగా మినీ అంబులెన్సు మంజూరు చేయాలన్నారు. చిన్న,పెద్ద సంబంధం లేకుండా గుండెపోటు, అకాల మరణాలు సంభవించిన వారికి ప్రస్తుత ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందలేదన్నారు. పార్టీ సభ్యత్వం ఉంటే తప్ప ప్రభుత్వాలు సహాయం చేయడం లేదన్నారు. పార్టీ సభ్యత్వం సంబంధం లేకుండా మరణించిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఆసరా కలిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత మూడు సంవత్సరాల నుండి వితంతువుకు కొత్త దరఖాస్తులు ఇవ్వడం లేదని, వెంటనే ప్రభుత్వం వితంతువులకు పింఛను వచ్చే విధంగా చర్య కోరారు. ప్రతి పంచాయతీలో పరిశుభ్రత కార్మికులకు


తాసిల్దార్ బాలాజీ రాజుకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకుడు పెద్దిరాజు

పెండింగ్ జీతభత్యాలు వెంటనే అందించాలన్నారు. గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో వీధి లైటు, డ్రైనేజీ లు, ఎస్సీ కమిటీ భనాలు ఏర్పాటు చేయాలన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న భూమిలేని నిరుపేద ఎస్సీలకు ప్రభుత్వ లేదా మిగులు భూములను మంజూరు చేయాలన్నారు. అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, లేని వారికి స్థలం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం ఎంఆర్పిఎస్ నాయకులు అది, పెద్దయ్య, పెద్దన్న, నాగరాజు, మురళి, ఆదినారాయణ, గంగరాజు, మల్లికార్జున, శివ తదితరులు పాల్గొన్నారు.


మండల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## వాజపేయ్ విగ్రహావిష్కరణకు పెద్ద సంఖ్యలో తరలిరండి

*మండల బిజెపి అధ్యక్షుడు కురబ తిప్పేస్వామి..*

**కనేకల్, డిసెంబర్ 8:**
అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్రహావిష్కరణకు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల బిజెపి అధ్యక్షుడు కురబ తిప్పేస్వామి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కార్యాలయంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. వాజ్ పేయ్ గారు భారత దేశ అభివృద్ధి కోసం ఎన్నో అద్భుతమైన సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. శత్రువులను సైతం మిత్రులుగా భావించి అందరి సహకారంతో దేశ అభివృద్ధికి పాటుపడే విధంగా అందరిని ఒక తాటిపైకి తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇన్చార్జ్ జీవి నాయుడు, అనంతపురం జిల్లా కార్యదర్శి కరణం నరేంద్ర స్వామి, కనేకల్ మండల కార్యదర్శి క్రాంతి కుమార్ యాదవ్,మండల ఉపాధ్యక్షులు కే నాగరాజు, మాజీ అధ్యక్షులు మల్లయ్య చౌదరి,మండల మహిళా ఉపాధ్యక్షురాలు నేత్రావతి, సీనియర్ లీడర్ నాగభూషణం, జక్కల వడికి ఎరి స్వామి, కార్యకర్తలు బసవరాజు,అనిల్ కుమార్,చంద్రకళ,మాల్యం నాగరాజు,మాల్యం మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.


డ్వాక్రా సంఘం సభ్యులకు పరిశ్రమలపై అవగాహన కలిగిస్తున్న దృశ్యం

## డ్వాక్రా సభ్యులకు పరిశ్రమలపై అవగాహన

**యాడికి, డిసెంబర్ 8 :**
జిల్లా పరిశ్రలుల కేంద్రం, డిఆర్డిఏ, ఏపిఎం సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్‌షాప్ డిఆర్‌డి ఏ తెలుగు శ్రీ వెంకటేశ్వర మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం డాక్రా సంఘం సభ్యులకు పరిశ్రమలపై అవగాహన నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యత , ఉపయోంగాలు, పరిశ్రమల శాఖ ద్వారా ఆమలు పరుస్తున్న ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన పథకం, సబ్సిడీ వివరాలు, ు పారిశ్రామికవేత్తలకు రాష్ట ప్రభుత్వం అందిస్తున్న రాయితీ వివరాలను జిల్లా పరిశ్రమలశాఖ, సహాయ సంచాలకులు రాజశేఖరరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియన్ ప్రమోషన్ అధికారులు, పి రవీంద్రనాథ్ రెడ్డి, భురవేశ్వరి , నిశాంత్, శ్రీనాథ్. డిఆర్డిఏ ఏపీఎం చంద్ర శేఖర్ , సిబ్బంది పాల్గొన్నారు.


తహసీల్దార్‌కి వినతి పత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

## రైతుల మిగులు భూమి అడంగల్‌లో చేర్చాలి

*సీపీఎం మండల కార్యదర్శి కోరి నాగరాజ్ ..*

**కనేకల్, డిసెంబర్ 8:**
మండలంలో ఉన్న రైతులకు మిగిలిన భూమి అడంగల్‌లో చేర్చాలని సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు తాసిల్దార్ బ్రహ్మయ్య కు సోమవారం వినతి పత్రం అందించారు. మండలంలోని మిగులు భూములు అన్య అక్రాంతం కాకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు జయచంద్ర రెడ్డి, సిపిఎం నాయకులు కాగిడి శర్మాస్, రామంజి తదితరుల రైతులు పాల్గొన్నారు.

## 15 న నల్లమాడలో ఉచిత వైద్య శిబిరం

**నల్లమాడ, డిసెంబర్ 8:**
నల్లమాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యులు మరియు ప్రభుత్వ ఎస్.కె మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో డిసెంబర్ 15న ఉదయం 10.30 గంటలకు పేదల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మండల టీడీపీ కన్వీనర్ మైలే శంకర్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రత్యేక వైద్యులు డాక్టర్ ఎస్ ఎం జునైద్ , డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ భాస్కర్ నాయుడు ,డాక్టర్ నభి,నల్లమాడ మెడికల్ ఆఫీసర్ బాబ్జన్ , మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది పాల్గొంటారన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపి కన్వీనర్ కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరవుతున్న సందర్భంగా నల్లమాడ మండల కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు హాజరుకావాలన్నారు.

# 20 నిమిషాల పాటు వెంకీ సందడి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ కామియో రోల్ చేస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీలో వెంకీ, చిరు పాటకు సంబంధించిన వార్తతో సినిమాపై అంచనాలు పెరిగి పోతున్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్ ఎంతసేపు కనిపించబోతున్నాడనే దానిపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేశాడు అనిల్ రావిపూడి. వెంకటేశ్ ఇందులో సుమారు 20 నిమిషాలు కనిపిస్తాడని చెప్పాడు. అంతేకాదు క్లైమాక్స్‌లో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగుతాయని క్లారిటీ ఇచ్చేశాడు. ఈ కామెంట్స్‌తో మూవీ లవర్స్‌కు ఫుల్ మీల్స్ వినోదాన్ని గ్యారంటీ అని చెప్పకనే చెబుతున్నాడు అనిల్ రావిపూడి. ఇప్పటికే మన శంకర వర ప్రసాద్ గారు నుంచి రిలీజ్ చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతుండగా.. శశిరేఖ సాంగ్ కూడా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రంలో వీటీవీ గణేశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వెంకటేశ్ ఎక్స్‌టెండెడ్ క్యామియో పాత్ర మరింత హైలైట్ కానుందని తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు. ఓ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడిన అనిల్ రావిపూడి, వెంకటేష్ పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుందని, కేవలం గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే కాకుండా 20 నిమిషాలపాటు ప్రేక్షకులను పూర్తిగా ఎంటర్‌టైన్ చేస్తాడని స్పష్టంచేశారు.ఇటీవల వెంకటేష్ ఒక పాట షూట్ కూడా పూర్తి చేశారు. వెంకీ ఎంట్రీతో సినిమా హాస్యభరిత వాతావరణం మరింత పెరిగేలా ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు స్టార్లు కలిసి కనిపించడం చాలా అరుదుగా జరిగే విషయం కావడంతో, ఈ కాంబినేషన్ స్క్రీన్‌పై సూపర్ ఎనర్జీ క్రియేట్ చేయనుంది. చాలా రోజుల తర్వాత మళ్లీ పూర్తిస్థాయి కామెడీ సినిమాతో వస్తున్నందుకు చిరంజీవి కూడా ఉత్సాహంగా కనిపిస్తున్నారు.చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల, సాహు గారపాటి సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



# కిడ్నాప& అత్యాచారం కేసులో కోర్టు తీర్పు





మళయాల నటుడు దిలీప్÷-ను నిర్దోషిగా తేల్చిన కోర్టు...కేరళలో సంచలనం సృష్టించిన లైంగిక వేధింపుల కేసులో కేరళ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఓ నటి అపహరణ, అత్యాచారం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ మలయాళ నటుడు దిలీప్ ను నిర్దోషిగా తేల్చింది. ఈ మేరకు ఎర్నాకులం కోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. 2017లో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం రేపింది. కారులో ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు నటుడు దిలీప్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో పోలీసులు నటుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు దిలీప్‌ను అరెస్ట్ కూడా చేశారు. అయితే బెయిల్‌పై అతడు రిలీజ్ అయ్యారు. ఇక ఎనిమిదేళ్లపాటూ సాగిన ఈ కేసులో కోర్టు నేడు సంచలన తీర్పు వెలువరించింది. ఆరోపణలపై తగిన ఆధారాలు చూపించలేకపోయిన కారణం చేత ఎర్నాకులం సెషన్స్ కోర్టు దిలీప్‌ను నిర్దోషిగా తేల్చింది. ఈ మేరకు సోమవారం ఉదయం తీర్పు వెలువరించింది. దిలీప్ సహా ముగ్గురిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఇక అత్యాచారం, కుట్ర కేసులో మరో ఆరుగురిని దోషులుగా తేల్చింది.

# రాజా సాబ్‌కు రిలీజ్ కష్టాలు లేవు

పీపుల్ మీడియా అధినేత విశ్వప్రసాద్

బాలకృష్ణ 'అఖండ 2' సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూడగా, ఆ సినిమా అనూహ్యంగా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల్లో, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా కూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటుందేమో అన్న ఆందోళన సోషల్ మీడియాలో వ్యక్తమవుతోంది. ఎందుకంటే ఈ సినిమా గత ఏడాది నుంచి వాయిదాలు పడుతూ వస్తోంది. కొద్ది రోజుల క్రితం ఢిల్లీకి చెందిన ఎ÷ఎజ ఎంట్టంల్గ÷న్మెంట్ సంస్థ, 'రాజాసాబ్'లో తాము పెట్టిన 218 కోట్ల పెట్టుబడికు సంబంధించిన ఒప్పందాలు ఉల్లంఘించబడ్డాయంటూ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిర్మాణ సంస్థ ప్రాజెక్టును నిర్దిష్ట టైమ్‌లైన్‌లో పూర్తి చేయలేదని వారు ఆరోపించారు. ఆ వివాదం అప్పటికి సద్దుమణిగినా, ఇప్పుడు అఖండ 2 సమస్యలతో మళ్లీ 'రాజాసాబ్' రిలీజ్‌పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ తాజాగా ఓ ఈవెంట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. రాజాసాబ్ కోసం బయట నుంచి తీసుకున్న పెట్టుబడులన్నీ క్లియర్ చేశాం. అవి వేరే నిధుల ద్వారా పూర్తి చేశాం. కొద్దిపాటి వడ్డీలు మాత్రమే మిగిలాయి. సినిమా బిజినెస్ జరిగే సమయానికి అవి కూడా క్లియర్ అవుతాయి. 'రాజాసాబ్' సంక్రాంతికి ఎటువంటి సందేహం లేకుండా రిలీజ్ అవుతుంది,' అని అన్నారు. సినిమాల రిలీజ్‌కు చివరి నిమిషంలో అడ్డంకులు సృష్టించడం వల్ల బయ్యర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతలు, టెక్నీషియన్స్ మొత్తం వేలాది కుటుంబాలు నష్టంలో పడుతాయి. భవిష్యత్తులో థర్డ్ పార్టీ వ్యక్తులు ఇలాంటి అంతరాయాలు కలిగించకుండా కఠినమైన చట్టపరమైన మార్గదర్శకాలు అవసరం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న 'రాజాసాబ్'ను దర్శకుడు మారుతి తెరకెక్కిస్తుండగా, ప్రభాస్ కొత్త అవతారంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. నిర్మాత వ్యాఖ్యలతో ఇప్పుడు ఫ్యాన్స్ కొంతవరకు ఊరటచెందారు.







# అఖండ-2కు తొలగిన కష్టాలు

12న విడుదలకు మార్గం సుగమం: తమ్మారెడ్డి వ్యాఖ్య

బాలకృష్ణ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తోన్న చిత్రం 'అఖండ 2' ఆర్థిక వ్యవహారల కారణంగా వల్ల చివరి నిమిషంలో వాయిదా పడింది. ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తుందా అని అందరూ ఆసక్తిగా ఉన్నారు. తాజాగా ఈ సినిమా ఇష్యూ క్లియర్ అయిందని టాలీవుడ్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. డిసెంబర్ 12న 'అఖండ 2' విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సంవత్సరంలో 'హరిహరవీరమల్లు', 'అఖండ 2' విడుదల విషయంలో ఇబ్బందులు వచ్చాయి. నిర్మాతలకు గతంలో ఉన్న ఆర్థికపరమైన కమిట్‌మెంట్‌ల కారణంగా ఇవి తలెత్తాయి. 'హరిహర వీరమల్లు' ఇష్యూ క్లియర్ కాగానే విడుదలైంది. ఇప్పుడు 'అఖండ 2' ఇష్యూ కూడా క్లియర్ అయింది. నా అంచనా ప్రకారం డిసెంబర్ 12న విడుదలయ్యే అవకాశం ఉంది. అందరూ దీనికోసం ఎదురుచూస్తున్నారు కాబట్టి సాధ్యమైనంత త్వరగా విడుదల చేస్తారు' అని అన్నారు. 'సినిమా విడుదల ఆలస్యమైనంత మాత్రాన దాని ఫలితంపై ప్రభావం పడదు. దానికి వచ్చే ఓపెనింగ్స్ అలానే ఉంటాయి. కాకపోతే ముందు చెప్పిన తేదీకే విడుదలైతే ఆ రోజు కోసం అందరూ సిద్ధంగా ఉంటారు కాబట్టి రెవెన్యూ విషయంలో కొంచెం వ్యత్యాసం ఉంటుందంతే. రూ.3 నుంచి రూ.4 కోట్లు తేడా రావొచ్చంతే. పెద్ద సినిమాలు బాగున్నా, బాలేకపోయినా వాటికి వచ్చే రెవెన్యూ మొదటి మూడు రోజుల్లోనే వచ్చేస్తుందని తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. డిసెంబర్ 12న ఈ సినిమా విడుదల కానున్నట్లు వార్తలు జోరందుకోవడంతో.. పలు ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఓవర్సీస్‌లోనూ 'అఖండ 2' విడుదల కానున్న విషయం తెలిసిందే. తాజాగా ఆస్ట్రేలియాలో ఈ సినిమా బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. దీంతో మేకర్స్ ఈ తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు అభిమానులు భావిస్తున్నారు.

# భర్త మహాశయులకు విజ్ఞప్తి

వభర్త మహాశయులకు విజ్ఞప్తి నుంచిమరో పాట టాలీవుడ్ యాక్టర్ రవితేజ ప్రస్తుతం కిశోర్ తిరుమల దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ చిత్రం భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే నయా టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, ఖిలాడి ఫేం డింపుల్ హయతి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ సాంగ్ విడుదల చేయగా మ్యూజిక్ లవర్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా సెకండ్ సింగిల్ అద్దం ముందు అప్‌డేట్ అందించారు. రవితేజ, డింపుల్ హయతి కాంబోలో రానున్న ఈ సాంగ్ ప్రోమోను డిసెంబర్ 10న సాయంత్రం 6:03 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. రవితేజ, డింపుల్ హయతి సూపర్ కూల్ ట్రాక్‌తో సాంగ్ విజువల్స్ ఉండబోతున్నట్టు తాజా లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ పక్కా ఫ్యామిలీ టచ్‌తో రవితేజ సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ హింట్ ఇచ్చేస్తుంది. టైటిల్ గ్లింప్స్‌లో భక్త మహాశయులకు విజ్ఞప్తి.. ఇవాళ 10 : 30 నిమిషాలకు స్వామి వారి కళ్యాణం. అనంతరం ప్రసాద వితరణ జరుగుతుందంటూ.. పంతులు వాయిస్ ఓవర్‌తో సాగే మాటలతో షురూ అయింది గ్లింప్స్. అనంతరం ఈ అనౌన్స్‌మెంట్ మనలో చాలా మంది చాలా సార్లు వినుంటాం. ఇప్పుడు నాకిది ఎందుకు గుర్తొచ్చిందంటే నా జీవితంలో ఉన్న ఇద్దరు ఆడవాళ్లు నన్ను రెండు ప్రశ్నలు అడిగారు. సమాధానం కోసం చాలా ఆలోచించాను. గూగుల్, ఏఐ, జెమినీ, చాట్ జీపీటీ ఇలా అన్నింటిని అడిగాను. వాటికి పెళ్లి కాకపోవడం




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.